నేటి దినపత్రిక
# సూర్య
సోమవారం
1 జనవరి
2024
పేజీలు 8
పల్నాడు జిల్లా

సమాజంలో నేటికీ మహిళా వివక్ష కొనసాగుతుంది. ఆడపిల్ల పుడితే అరిష్టంగాను, మగ శిశువు పుడితే పండగల చేసుకుంటున్నా జనార్యంలో చైతన్యం రావాలి. అంతరించిపోయిన మాతృస్వామ్య వ్యవస్థను పునరుద్ధరించకపోయిన మహిళలను పురుషులతో సమానంగా చూడాలి. పుక్కిట పురాణాలు ,ఇతిహాసాలు, వివిధ మత గ్రంథాలు మహిళలను చులకనగా చూశాయి.. చూస్తున్నాయి. ఇలాంటి తరుణంలో ఏపీ సీఎం జగన్ మోహన్ రెడ్డి లింగ వివక్షను అధికమించడానికి బంగారు తల్లి పథకాన్ని అమలు చేస్తున్నారు.  ఈ పథకాన్ని ఇంకా మెరుగుపరిచి పల్నాడు జిల్లా కలెక్టర్ శివ శంకర్ "బంగారు తల్లి 2.0 "గా రూపొందించి ఆడపిల్ల పుట్టుక మహొూత్సవము పేరుతో 2024 జనవరి నుంచి ప్రారంభించనున్నారు.

**నరసరావుపేట మేజర్ న్యూస్**

# ఆడపిల్ల పుట్టుక మహోత్సవం

- పల్నాడు జిల్లాలో 'బంగారు తల్లి 2.0'
- త్వరలో ప్రారంభం..




సమాజంలో ఉన్న అవకాశాలని వినియోగించుకుని మెరుగైన సమాజాన్ని సృష్టించాలని పల్నాడు జిల్లా కలెక్టర్ శివ శంకర్ వినూత్న రీతిలో ప్రయత్నం చేస్తున్నారు. రాష్ట్ర ప్రభుత్వ అమలు చేస్తున్న సంక్షేమ పథకాల అమలులో ఈయన శైలే వేరు. కొత్త సంవత్సరంలో నూతనంగా ఆలోచించి ఆడపిల్ల పుట్టుకే మహొూత్సవంగా నిర్వహించాలని తలంచారు. అనుకున్నది కడువుగా బంగారు తల్లి ఫేజ్1కు మెరుగులు దిద్ది బంగారు తల్లి 2.0గా రూపొందిం చారు. 2024 జనవరి మొదటి వారంలో ప్రారంభించనున్నారు.

**బంగారు తల్లి 2.0**

బంగారు తల్లి ఫేజ్-2 (ఆడపిల్ల పుట్టుక మహొూత్సవము) కార్యక్రమము జిల్లా ఐసిడిఎస్ , జిల్లా విద్యాశాఖ మరియు జిల్లా వైద్య ఆరోగ్యశాఖల సమిష్టి కృషితో ప్రారంభించబడుతుందని జిల్లా కలెక్టర్ శివ శంకర్ అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఐసిడిఎస్, జిల్లా విద్యాశాఖ మరియు జిల్లా వైద్య ఆరోగ్య శాఖల సమిష్టి కృషితో ఈ కార్యక్రమం సమర్ధవంతముగా జిల్లాలో అమలు చేయుటకు ప్రణాళిక రూపొందించబడినదన్నారు. జిల్లా వైద్య మరియు ఆరోగ్యశాఖ పరిధిలోని ఏ ప్రభుత్వ ఆసుపత్రిలో నైనా ఆడ శిశువు జననం సంభవించినట్లయితే దానిని ఒక మహొూత్సవంగా సన్మాన కార్యక్రమను నిర్వహించా లన్నారు. ఆడపిల్ల మిగతా 3వ పేజీలో





# టికెట్ల కేటాయింపుపై ఆచి తూచి నిర్ణయం

- కొన్ని సీట్ల పునరాలోచనలో వైసీపీ అధిష్టానం
- జగన్ నిర్ణయానికి 90 శాతం సిటింగుల సమర్ధన
- టిక్కెట్ ఆశించి బంగపడ్డ నేతల్లో అసంతృప్తి
- మైలేజీ ఉన్నవారికే టిక్కెట్లు
- పల్నాడుపై ప్రధాన ఫోకస్ పెట్టిన వైఎస్ జగన్
- తుది నిర్ణయం చేసేంతవరకు ఎవరికి దక్కని అపాయింట్‌మెంట్

నేటి దినపత్రిక సూర్యబ్యూరో, పల్నాడు జిల్లా

గెలుపే లక్ష్యంగా ఎన్నికల రణ క్షేత్రంలోకి దూకుతున్న వైసిపి టిక్కెట్ల కేటాయింపులో ఆచి తూచి నిర్ణయం తీసుకుంటుంది. పార్టీ అధినేత, వైయస్ జగన్ మోహన్ రెడ్డి కేటాయింపులో వ్యూహాత్మక చర్యలు పార్టీలోని అందరినీ ఆలోచింపజేస్తున్నాయి. జంబ్లింగ్ విధానంలో చేపడుతున్న ఇక్కట్ల కేటాయింపు అందర్నీ ఆశ్చర్యానికి గురిచేస్తున్నాయి. ముఖ్యంగా మిగతా 3వ పేజీలో

## స్టూడెంట్ యూనియన్ ఫర్ నేషన్ (సన్) ఆధ్వర్యంలో ఘనంగా నూతన సంవత్సర వేడుకలు




సత్తెనపల్లి ప్రతినిధి, మేజర్‌న్యూస్: స్టూడెంట్ యూనియన్ ఫర్ నేషన్ (సన్) ఆధ్వర్యంలో ఘనంగా నూతన సంవత్సర వేడుకలు జరిగాయి. సత్తెనపల్లి పట్టణం లోని స్టూడెంట్ యూనియన్ ఫర్ నేషన్ (సన్) సభ్యులు నూతన సంవత్సరానికి స్వాగతం పలుకుతూ పలు సేవ కార్యక్రమాలు నిర్వహించారు. ముందుగా ఆదరణ అనాధ వృద్ధుల శరణాలయం నందు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. చలి తీవ్రత వల్ల ఇబ్బందిపడుతున్న పట్టణం లోని బస్సు స్టేషన్, రైల్వే స్టేషన్ సమీపంలో గల వృద్ధులకు, అనాధలకు దుప్పట్లు పంపిణి చేసారు. ఈ కార్యక్రమం లో కమిటీ సభ్యులు కాకర్ల సాయికుమార్, పెరుమాళ్ళ మణికుమార్, పులిపాటి కుమార్ పాల్గొన్నారు.

## నియోజకవర్గంలో వివిధ కార్యక్రమాల్లో పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే కొమ్మాలపాటి



పెదకూరపాడు, మేజర్‌న్యూస్: పెదకూరపాడు మండలం బుచ్చయపాలెం గ్రామంలో శ్రీ పోలేరమ్మ తల్లి మహాలక్ష్మి అమ్మవార్ల 16 రోజులు పండగ కార్యక్రమంలో పెదకూరపాడు నియోజకవర్గం మాజీ శాసనసభ్యులు డాక్టర్ కొమ్మాలపాటి శ్రీధర్ ముఖ్యఅతిథిగా పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వ హించారు. అనంతరం పెదకూరపాడు మండలం గారపాడు గ్రామం లో స్వాములు ఇరుముడ్లు కార్యక్రమంలో పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. శబరిమల యాత్ర విజయవంతం కావాలని కోరారు. ఈ కార్యక్రమంలోఆయనవెంట స్థానిక నాయకులు కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు.

## వైసిపి నాయకుని కుమారుని పెళ్లికి హాజరైన మల్లెల రాజేష్ నాయుడు



చిలకలూరిపేట, మేజర్‌న్యూస్: పట్టణానికి చెందిన ప్రముఖ బంగారు నగలు వ్యాపారి వైసిపి నాయకులు పొట్టి వెంకట శివ రత్న బాబు ద్వితీయ కుమారుడు అభిషేక్ నిశ్చితార్థ వేడుక ఆదివారం గుంటూరులో జరిగింది. వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ చిలకలూరిపేట నియోజకవర్గ సమన్వయకర్త మల్లెల రాజేష్ నాయుడు ఈ కార్యక్రమంలో పాల్గొని కాబోయే వధూవరులను ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ షేక్ రఫాని, వైస్ చైర్మన్ కొలిశెట్టి శ్రీనివాసరావు, మునిసిపల్ మాజీ వైస్ చైర్మన్ రాచుమల్లు బదరీ నారాయణమూర్తి, కోఆప్షన్ సభ్యులు పోలిశెట్టి మస్తాన్ రావు, ఎడ్లపాడు జడ్పిటిసి సభ్యులు ముక్తావాసు, వైఎస్ఆర్సిపి పట్టణ అధ్యక్షులు పఠాన్ తలహాఖాన్, చిలకలూరిపేట మండల అధ్యక్షులు గుత్తా వేమలయ్య, పెదవల్లి చిన్నబాబు, మైనార్టీ సెల్ అధ్యక్షులు బేరింగ్ మౌలాలి, రాష్ట్ర డైరెక్టర్ షేక్ ధరియవాలి, సాపా సైదావలి తదితరులు పాల్గొన్నారు.

## నియోజకవర్గ ప్రజలకునూతన సంవత్సర శుభాకాంక్షలు వైసిపి ఇంచార్జ్ రాజేష్ నాయుడు



చిలకలూరిపేట,మేజర్‌న్యూస్: వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ చిలకలూరిపేట నియోజకవర్గ సమన్వయకర్త మల్లెల రాజేష్ నాయుడు ఆధ్వర్యంలో సోమవారం 2024 నూతన సంవత్సర వేడుకలు పట్టణంలోని ఎన్నార్టీ సెం టర్ సమీపంలోని పాత పశువుల సంత ప్రాం గణంలో ఉదయం 7 గంటల నుండి జరగ నున్నట్టు పార్టీ వర్గాలు తెలిపాయి. నాయ కులు, కార్యకర్తలు , ప్రజలు ఈ వేడుకలకు హాజరై విజయవంతం చేయయాలని వారు కోరారు.

# మున్సిపల్ కార్మికుల పై చిన్న చూపెందుకు



నరసరావుపేట, మేజర్‌న్యూస్: మున్సిపాలిటీ పారిశుధ్య కార్మికులు చేస్తున్న సమ్మెకు తెలుగుదేశం పార్టీ నరసరావుపేట నియోజకవర్గ ఇన్చార్జి డాక్టర్ చదలవాడ అరవింద బబు మద్దతు పలికారు. ఆదివారం ఈ మేరకు నరసరావుపేట మున్సిపల్ కమిషనర్ కార్యాలయాన్ని కార్మికులతో కలిసి ముట్టడించారు.నిద్రాహారాలు మాని కార్మికులు రోడ్ల పై ఆందోళనలు చేస్తూ,ఆకలి కేకలు పెడుతుంటే ప్రభుత్వానికి పట్టదా అని ప్రశ్నించారు.తక్షణమే కమిషనర్ వచ్చి సమాధానం చెప్పాలన్నారు. మున్సిపల్ కమిషనర్ కి కాల్ చేసి కార్యాలయానికి రావాలన్నారు.ఇన్నాళ్లుగా ఉద్యమిస్తున్న వారి పై ఎందుకింత ఉక్కుపాదంతో అణచివేసే ప్రయత్నం చేస్తున్నారని కమిషనర్‌ను నిలదీశారు. మున్సిపాలి టీకి కోట్లలో వస్తున్న ఆదాయం మొత్తం ఎమ్మెల్యే గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డి జేబుల్లోకి చేరడం వల్లనే కార్మికులకు జీతాలివ్వలేని దుస్థితి నెలకొందని మండిపడ్డారు.ప్రజాస్వామ్య బద్దంగా తమ హక్కుల కోసం పోరాడే వారిని పోలీసులు అడ్డుకోవడం పై అసహనం వ్యక్తం చేశారు.భరోసా ఇవ్వాల్సిన అధి కారులు బాధ్యతారాహిత్యంగా వ్యవహరిస్తారా అని నిలదీశారు.ఆరోగ్యం బాగాలేకున్నా ఉద్యమాలు చేస్తున్న వారి పై పోలీసులను ప్రయోగించడం దుర్మార్గమనిడా??చదలవాడ ధ్వజమెత్తారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ కార్మికులు,సిఐటియుసి నాయకులు, టీడీపీ నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.

## నియోజకవర్గ ప్రజలకు నూతన సంవత్సర శుభాకాంక్షలు ఎం రాధాకృష్ణ



చిలకలూరిపేట, మేజర్‌న్యూస్: చిలకలూరిపేట నియోజకవర్గంలోని అన్ని వర్గాల ప్రజలకు 2024 నూతన సంవత్సర సందర్భంగా హృదయపూర్వక శుభాకాంక్షలు తెలియజేస్తున్నాను 2023వ సంవత్సరంలో మిగిల్చిన చేదు జ్ఞాపకాలు అన్నిటినీ మరిచిపోయి 2024వ సంవత్సరంలో ప్రవేశించబోతున్న ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర రైతు రైతు కూలీలకు మహిళలు విద్యార్థుల కు అన్ని చేతివృత్తుల వారికి కార్మికులకు కర్షకులకు మేలు చేకూరాలని వారి వారి జీవన విధానాలలో విజయం లభించాలని మన స్పూర్తిగా కోరుకుంటున్నాను శాంతి సహనంతో ప్రజలంతా ఒకరి భావాలను మరొకరు గౌరవించుకుంటూ ఐక్యంగా మెలగాలని రాష్ట్ర అభివృద్ధిలో భాగస్వాములు కావా లని మనస్ఫూర్తిగా కోరుకుంటు న్నాను మీ రాధాకృష్ణ రాష్ట్ర కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి మరియు చిలకలూరిపేట నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్.

## టీడీపీ నాయకుల ఆధ్వర్యంలో ఘనంగా నూతన సంవత్సర వేడుకలు



విజయపురిసౌత్, మేజర్‌న్యూస్: నూతన సంవత్సర వేడుకలను టీడీపీ, జనసేన నాయకుల ఆధ్వర్యంలో ఆదివారం విజయపురిసౌత్ లోని సాగర్ క్యాంపులో ఘనంగా నిర్వహించారు. ముందుగా కేక్‌ను కట్ చేసి అనంతరం నూతన సంవత్సర శుభాకాం క్షలు తెలియజే శారు.ఈ సందర్భంగా మాజీ మార్కెట్ యార్డ్ వైస్ చైర్మన్ గూండాల శ్రీనివాస్ యాదవ్ మాట్లాడుతూ నూతన సంవత్సరం లో రాష్ట్రంలో టీడీపీ అధికారంలోకి వస్తుందన్నారు. ప్రజలు చంద్రబాబు సీఎం కావాలని కోరుకుంటున్నారని తెలిపారు. టీడీ పీ,జనసేన పొత్తును అన్ని వర్గాలు హర్షిస్తున్నారని పేర్కొన్నారు. వచ్చే ఎన్నికల్లో మాచర్ల లో టీడీపీ ఇంఛార్జ్ జూలకంటి బ్రహ్మారెడ్డి కి ప్రజలు బ్రహ్మారథం పడుతారని చెప్పారు. ఈ కార్యక్రమంలో పల్నాడు జిల్లా ఎస్సి సెల్ అధ్యక్షుడు సాతులూరి కుమార్,రాజ బోయిన మధు, తగుళ్ల కృష్ణ, సత్తిబాబు, ఎరిపల్లి వెంకటేశ్వర్లు, ఎరిపల్లి నరసింహులు,సిహెచ్ అప్పలరాజు, మైలపల్లి అప్పల రాజు, గంటా దనుంజయరావు, నూకరాజు, జగదీష్, జనసేన నాయకుడు రాహు ల్,పవన్ కుమార,మైలపల్లి పోల య్య, ఉమ్మడి మల్లికార్జున,తదితరులు పాల్గొన్నారు.

## పోటీ కార్మికులను దించడం సరికాదన్న పారిశుద్ధ్య కార్మికులు




పిడుగురాళ్ల రూరల్, మేజర్‌న్యూస్: పట్టణంలో పారిశుద్ధ కార్మికులు గత ఆరు రోజులుగా సమ్మెను కొనసాగిస్తుంటే,ఈరోజు ఆదివారం తెల్లవారుజామున పోటీ కార్మికులను తీసుకొచ్చి పని చేయిస్తుంటే, పారిశుద్ధ్య కార్మికులు తమ పొట్ట కొట్టొద్దని వారిని అడ్డుకున్నారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం 6 రోజులుగా మేము సమ్మె చేస్తుంటే సమస్య పరిష్కరించకపోగా,పోటీ కార్మికులను దించటం ఏమిటి మా పొట్ట కొడతారా అని వారు. ప్రశ్నించారు.ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం పంతానికి పోకుండా తమ సమస్యలు వెంటనే పరిష్కరించాలని,ఏవైతే రాష్ట్ర ముఖ్యమంత్రి హామీ ఇచ్చారో,ఆహామీలు వెంటనే నెరవేర్చాలని,కనీసం రూ .26,000 ఇవ్వాలని,సమాన పనికి సమాన వేతనం అమలు చేయాలని,ఆప్కాస్ సంస్థను రద్దు చేయాలని, పెన్షన్ సౌకర్యం కల్పించాలని వారి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఇలాంటి చర్యలు ప్రభుత్వం చేపడితే తమ సమ్మెను ఉధృతం చేస్తామని హెచ్చరించారు. అనంతరం10 గంటలకు ఆరో రోజు సందర్భంగా కళ్లకు నల్ల రిబ్బన్లు ధరించి సమ్మెను కొనసాగించారు.ఈ కార్యక్రమంలో సిఐటియు మండల కార్యదర్శి తెలకపల్లి శ్రీనివాసరావు,పారిశుద్ధ కార్మికులు ప్రతాపు,కొండలు బ్రహ్మయ్య, నాగేశ్వరావు, మార్తమ్మ, ఏరమ్మ,జయేంద్ర, లక్ష్మి అనంతలక్ష్మి, పార్వతి,సురేంద్ర, వినోద్,సీతారామయ్య పాల్గొన్నారు.

## రానున్న ఎన్నికల్లో పెద్దకూరపాడు శాసనసభ స్థానం తెదేపా కైవసం: మాజీ ఎమ్మెల్యే కొమ్మాలపాటి



పెదకూరపాడు, మేజర్‌న్యూస్: పెదకూరపాడు శాసనసభ స్థానం రానున్న ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీ కైవసం చేసుకోనున్నదని పెదకూరపాడు మాజీ శాసనసభ్యులు కొమ్మాలపాటి శ్రీధర్ జోష్యం చెప్పారు. ఆదివారం విలేకరుల సమావేశంలో శ్రీధర్ మాట్లాడుతూ నా పేరు వింటేనే ప్రస్తుత ఎమ్మెల్యే శంకర్రావుకి నిద్ర పట్టడం లేదనుకుంటా అని ఎద్దేవా చేశారు. పెద్దకూరపాడు శాసనసభ తెదేపా సీటు గురించి ప్రచారం చేయటం వెనుక ఆయన అభద్రతా భావం దాగి ఉందని తెలిపారు. మా అధినాయకుడు ,మా పార్టీ తీసుకునే నిర్ణయాల గురించి

**మీరు ఆలోచిస్తున్నారంటే...**

**ఓటమి భయం పట్టుకొనే కదా!**

నువ్వేం కంగారు పడొద్దు సీటు నాదే -గెలుపు నాదే అని దీమా వ్యక్తం చేశారు. గడిచిన ఐదు సంవత్సరాల కాలంలో వైకాపా ప్రభుత్వం పెద్దకూరపాడు నియోజకవర్గంలో ఒరగబెట్టింది ఏమీ లేదన్నారు. అధికార దురహంకారమే అతనికి చేటు చేస్తుందన్నారు. పెదకూరపాడు నియోజకవర్గంలో తెదేపా విజయం తథ్యం అని జోష్యం తెలిపారు.

# టికెట్ల కేటాయింపుపై ఆచి తూచి నిర్ణయం

(మొదటి పేజీ తరువాయి)

సిట్టింగ్ ఎమ్మెల్యేల మార్పిడి వ్యవహారంలో దూకుడుగా వెళితే బాగుండదు అన్న భావనతో మళ్లీ పునరాలోచనలో పడ్డట్టుగా తెలుస్తోంది. పులి విడత ప్రత్యామ్నాయ మార్గాల జాబితాను రిలీజ్ చేసిన నేపథ్యంలో అందరూ ఆశ్చర్యం వ్యక్తం చేశారు. అయితే, ముఖ్యమంత్రి చేపడుతున్న వ్యూహాత్మక ఎత్తుగడకు సుమారు 90 శాతం మంది సిటింగులలో సానుకూల పవనాలు వ్యక్తం అవుతున్నాయి. ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి తీసుకుంటున్న చర్యలు పార్టీ అధికారంలోకి రావడానికి ఏమైనా భావన వారిలో వ్యక్తమవుతోంది. దీంతో ఎక్కడికక్కడ అసంతృత్తులు లేకుండా ఉండటంతో వైసిపి అధిష్టానం నిర్భయంగా ఉంది. ముఖ్యమంత్రి చేపడుతున్న టికెట్ల ప్రయోగం 10 శాతం నేతలలో అసంతృప్తి రగిలిస్తోంది. దీంతో వారు బహిరంగంగానే వ్యతిరేకిస్తున్నారు.కొందరు నేతలు అధిష్టానం పై దిక్కరస్వరాన్ని వినిపిస్తున్నారు. ఈ నేపథ్యంలో కొందరు నేతలతో అధిష్టానం పెద్దలైనా సజ్జల రామకృష్ణారెడ్డి, సీఎం ఓ కార్యాలయం సభ్యులు ధనుంజయ రెడ్డి తో మాట్లాడుతున్నట్లుగా సమాచారం అందుతుంది. కొంతమంది టిక్కెట్ నాకే కావాలని పట్టుబడుతున్న నేపథ్యంలో వారికి కూడా రెండోసారి నచ్చజెప్పే పనిలో ఉన్నారు. ఇది ఇలా ఉండగా, ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి చేపడుతున్న మార్పులు చేర్పులపై సానుకూల స్పందన ఉన్న.. మళ్లీ కొన్నింటిపై పునరాలోచన చేయాలన్న యోచన ఉన్నట్లు సమాచారం అందుతుంది. కొంతమంది కొత్తవారిని ఎంపిక చేయాలన్న నిర్ణయం లో కూడా అధిష్టానం ఉన్నట్లుగా భావిస్తున్నారు. గుంటూరు జిల్లాలో ఉన్న 17 నియోజకవర్గాల్లో సుమారు 6 నియోజకవర్గాల్లో మార్పులు ఉండవచ్చునని భావిస్తున్నారు. ఇప్పటికే తాటికొండ, వేమూరు, గుంటూరు టు, గుంటూరు వన్, పత్తిపాడు, చిలకలూరిపేట లలో మార్పులు చోటుచేసుకున్నాయి. ముఖ్యంగా పల్నాడు లోని ఏడు నియోజకవర్గాల పై దృష్టి సారించిన ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి కసరత్తు చేసినట్లుగా తెలుస్తోంది. ఇప్పటికే వినుకొండ, చిలకలూరిపేట కు గ్రీన్ సిగ్నల్ ఇచ్చిన సీఎం జగన్మోహన్ రెడ్డి మరో ఐదు నియోజకవర్గాలకు గ్రీన్ సిగ్నల్ ఇవ్వాల్సి ఉంది. వాటిని కూడా ఈ వారం రోజులు లోపుగా ప్రకటించే విధంగా ప్రణాళికలు సిద్ధం చేసినట్లుగా సమాచారం అందుతుంది. నరసరావుపేటలో గోపిరెడ్డి శ్రీనివాస్ కు వ్యతిరేకంగా, సత్తెనపల్లి లో అంబటి రాంబాబుకు వ్యతిరేకంగా టికెట్ ఇవ్వద్దంటూ స్థానానికి మొరపెట్టుకున్నారు. అయితే,గురజాల నియోజకవర్గం మాత్రం భిన్నంగా ఉంది. ఇక్కడ ఎమ్మెల్యే కాసు మహేష్ రెడ్డి, జంగా కృష్ణమూర్తి మధ్య పోటీ నడుస్తోంది. ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీ వర్గాలకు చెందిన నాకు గురజాల టికెట్ ఇవ్వాలని ఎమ్మెల్సీ జంగా కృష్ణమూర్తి అధిష్టానం అభ్యర్థిస్తున్నారు. రెండుసార్లు ఎమ్మెల్యేగా చేసిన నాకు అవకాశం కల్పించాలని కోరుకుంటున్నారు. దీంతో ఈ కార్యక్రమాలు కూడా స్పీడ్ అయ్యాయి. ఎమ్మెల్యే కాసు మహేష్ రెడ్డి చేసిన వ్యాఖ్యలకు నిరసనగా జంగా కృష్ణమూర్తి తనయుడు పిడుగురాళ్ల జడ్పిటిసి వెంకట కోటయ్య రాజీనామా చేశారు. ఎమ్మెల్యే వ్యాఖ్యలకు నిరసనగానే తాను ఈ చర్యలకు పూనుకున్నట్లుగా తెలిపారు.అయితే, గురజాల నియోజకవర్గం లో జరుగుతున్న పరిణామాల నేపథ్యంలో రోజురోజుకు రాజకీయాలు మార్పు చేసుకుంటున్నాయి. గురజాల నియోజకవర్గంలో రెండు వర్గాలుగా విడిపోయిన నేతలు టికెట్ల విషయాన్ని అలా ఉంచితే అలా ఉంచితే , ఇరువర్గాలు మాత్రం సోషల్ మీడియాలో ఒకరిపై ఒకరు విమర్శలు చేసుకుంటున్నారు. మా నేత గొప్ప అంటే మా నేత గొప్ప అంటూ విమర్శలు చేసుకుంటున్నారు. ఏది ఏమైనా, ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి టికెట్ల కసరత్తు పూర్తి అయ్యేంతవరకు ఎవ్వరికి అపాయింట్మెంట్ కూడా ఇవ్వడం లేదన్న సంగతి తెలుస్తోంది. అధిష్టానం పెద్దలు చెప్పినట్టు వినకపోతే పార్టీ చర్యలు కూడా తీసుకునే అవకాశం ఉందని కూడా సమాచారం అందుతుంది.

## నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపిన బొల్లా



**వినుకొండ మేజర్ న్యూస్ :** నియోజకవర్గ ప్రజలకు ఎమ్మెల్యే బొల్లా బ్రహ్మనాయుడు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు రానున్న నూతన సంవత్సరంలో నియోజకవర్గ ప్రజలు ఆర్థిక అభివృద్ధిని సాధించడంతోపాటు నియోజకవర్గ అభివృద్ధిలో పాలుపంచుకొని ప్రతి ఒక్కరూ సుఖ సంతోషాలతో ఉండాలని కోరారు.

## భవనం శ్రీనివాసరెడ్డి సతీమణి పార్థీవ దేహాన్ని నివాళులర్పించిన మక్కెన



**వినుకొండ మేజర్ న్యూస్ :** మండలం లోని విఠంరాజుపల్లి గ్రామంలో భవనం శ్రీనివాసరెడ్డి సతీమణి అకాల మరణాన్ని చింతిస్తూ వారి పార్థివ దేహాన్ని సందర్శి ంచి నివాళులు అర్పించిన వైస్సార్ సీపీ నాయకులు వినుకొండ మాజీ ఎమ్మెల్యే మక్కెన మల్లికార్జునరావు . ఆయన వెంట వైఎస్ఆర్సిపి నాయకులు పాల్గొన్నారు..

# ప్రజా చైతన్యమే యువజన లక్ష్యం

- సంక్షేమ పాలనను ప్రజల్లోకి తీసుకువెళ్లండి
- హామీలు అమలు చేసిన ఘనత జగనన్నకే సాధ్యమైంది
- వైస్ఆర్‌సీపీ యువజన విభాగం సమావేశంలో మంత్రి అంబటి



**సత్తెనపల్లి రూరల్, మేజర్ న్యూస్ :** సకల జన సంక్షేమంతో, పారదర్శక పాలనతో అన్ని వర్గాల అభివృద్ధికి కృషి చేసిన జగన్మోహన్ రెడ్డి సుపరిపాలనను ప్రజల్లోకి తీసుకెళ్లి వారిని చైతన్యం చేయాల్సిన బాధ్యత వైయస్సార్సీపి యువజన విభాగానిదేనని రాష్ట్ర జలవనరుల శాఖామాత్యులు అంబటి రాంబాబు అన్నారు. ఆదివారం నియోజకవర్గంలోని మండలాల యువజన విభాగం అధ్యక్షులు, జిల్లా కమిటీ కి ఎంపికైన సభ్యులతో జరిగిన అభినందన సభ కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగించారు. ఈ సందర్భంగా మంత్రి అంబటి మాట్లాడుతూ తెలుగుదేశం, జనసేన పార్టీలు కలిసి వస్తాయని వారు సరిపోక మరో పార్టీని కూడా వెతుక్కుంటున్నారని ఎద్దేవా చేశారు. చంద్రబాబు, పవన్ లు ఎంతమంది కలిసి వచ్చినా, ఎవరెవరు తోడుగా వచ్చినా జగన్మోహన్ రెడ్డిని ఓడించలేరని, ప్రజల ఆశీర్వాదం ఉన్నంతకాలం వైయస్ఆర్సీపీకి తిరుగు లేదన్నారు. గుంటూరు వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ నిమ్మకాయల రాజనారాయణ , వైఎస్ఆర్సిపి యువజన విభాగం పల్నాడు జిల్లా అధ్యక్షులు పడాల శివారెడ్డి తదితరుల ప్రసంగించారు. ముందుగా చెక్ పోస్ట్ వద్ద నుంచి భారీ సంఖ్యలో ర్యాలీ నిర్వహించారు. వైఎస్ఆర్సిపి కార్యాలయం వరకు జరిగిన ఈ ర్యాలీలో అభిమానులు జై జగన్ , జై అంబటి అంటూ నినాదాలు చేశారు. కార్యక్రమంలో సత్తెనపల్లి పట్టణ, రూరల్ ,ముప్పాళ్ళ రాజుపాలెం ,నకరికల్లు మండలాల అధ్యక్షులు శెట్టి ఆనంద్, తేలుకుట్ల సైదారావు, షేక్ మహబూబ్ సుభాని ,భత్తుల శివయ్య, ఎస్ కే జి నన్నేసా, పల్నాడు జిల్లా కార్యదర్శులు గొలమారి వెంకటరామిరెడ్డి,కాటమనేని రామచంద్రరావు,సయ్యద్ అహ్మద్, బొడ్డు వెంకటేష్, లింగాల రామరాజు తదితరులను మంత్రి అంబటి ముఖ్య అతిథులు అభినందించారు. పట్టణ పార్టీ అధ్యక్షులు సహారా మౌలాలి, మండలాల కన్వీనర్లు, జెసిఎస్ ఇంఛార్జు లు, అనుబంధ విభాగాల బాధ్యులు తదితరులు ఉన్నారు.

# జిల్లా పాస్టర్లు ఫెలోషిప్ అధ్యక్షునిగా బిషప్ డా జయప్రకాష్

**పిడుగురాళ్ల టౌన్, మేజర్ న్యూస్ :** పల్నాడు జిల్లా కలెక్టర్& డిస్ట్రిక్ట్ మేజిస్ట్రేట్ కార్యాలయము, నరసరావుపేట నందు శివశంకర్ లోతేటి ఐ ఏ ఎస్ వారి అధ్యక్షతన పల్నాడు డిస్ట్రిక్ట్ పాస్టర్స్ ఫెలోషిప్ రి.జి.నెం: 319/ 23 పిడుగురాళ్ళ ప్రారంభోత్సవ కార్యక్రమం జరిగినది.ఈ సందర్భంగా కలెక్టర్ పల్నాడు జిల్లా లోని పాస్టర్స్ అందరు ఐకమత్యముగా పల్నాడు జిల్లా స్థాయి ఏర్పాటు చేసుకోవటం శుభపరిణామం అని పలికి పల్నాడు జిల్లలో ఈ ఫెలోషిప్ వలీవ చెట్టు వలె ఎదిగి చెట్టులోని ఆకులు లాగా జిల్లాలోని సేవకులు అందరు కలసి ఉండాలి అని కోరినారు. ఈ కార్యక్రమములో నరసరావుపేట శాసన సభ్యులు డా" గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డి ఫెలోషిప్ లోగోను ప్రారంభించారు.ఈ సందర్భముగా వారు పల్నాడు జిల్లా కి ఈ ఫెలోషిప్ వెలుగుగా ఉండాలి. అని పాస్టర్స్ అందరు మంచి సమరయులు వలె క్రీస్తు ప్రేమను జిల్లా ప్రజలందరకు చూపించాలని తెలిపినారు.ఈ కార్యక్రమములో పలనాడు జిల్లా పాస్టర్స్ ఫెలోషిప్ ద్వారా గుర్తింపు కార్డులను వారి చేతులమీదుగా అందజేశారు. ఈ కార్యక్రమములో పల్నాడు డిస్ట్రిక్ట్ పాస్టర్స్ ఫెలోషిప్ ప్రెసిడెంట్ బిషప్ .డా" గంజికుంట జయప్రకాష్ (వైస్ ప్రెసిడెంట్లు) రెవ:కాల్వ యేసుపాదం (రెవ: గ్రంధి షాలేం రాజు )(రెవ:అమృతపూడి పాపారావు ) (జనరల్ సెక్రటరీ రెవ:జి.ప్రకాష్ ) (సెక్రటరీ రెవ: చెదలవాడ భాస్కరరావు) (ట్రెజరర్ రెవ:ఆకుల సువర్ణరాజు) (జాయింట్ సెక్రటరీ పాస్టర్ మాగులూరి యెహోషువ) (జాయింట్ ట్రెజరర్ పాస్టర్ రసమెట్టి ఏసుబాబు ) ( గౌరవ సలహాదారులు: పాస్టర్ ముంద్ర సైమన్ ) (పాస్టర్ పల్బారి జోషప్)( పాస్టర్: వర్ణ రాంబాబు)( పాస్టర్ : ఆలేటి జోసఫ్ కుమార్)( పాస్టర్: పందిటి సీమోను)( పాస్టర్: సి వి ఏ రత్నం) పాస్టర్: దుగ్గి రాంబాబు )(పాస్టర్. పొలిమెట్ల ప్రదీప్ కుమార్ )( పాస్టర్: మేడూరి శ్రీకాంత్ )( పాస్టర్: నెదనపు యేషియా ) ( పాస్టర్: పొలెన్సు ) తదితర ప్రభుత్వ అధికారులు జిల్లాలోని కొందరు దైవసేవకులు పాల్గొన్నారు.

# ఆడపిల్ల పుట్టుక మహోత్సవం

(మొదటి పేజీ తరువాయి)

పుట్టుక మహోత్సవము అన్ని ప్రభుత్వ ఆసుపత్రిలో ప్రతి మంగళ, శుక్రవారాలలో నిర్వహించాలన్నారు. ఈ కార్యక్రమము ఆసుపత్రి డెవలప్మెంట్ కమిటీ సభ్యుల సమక్షంలో సంబంధిత ఆడ శిశువుయొక్క తల్లిదండ్రులు, బంధుమిత్రులతోపాటు సంబంధిత వైద్యాధికారులు, ఆశాలు మరియు ఇతర సిబ్బందితోపాటుగా బంగారు తల్లి ఫ్లెక్సీ తో చిన్నపాటి కేక్ కటింగ్ సంబరాన్ని జరుపుకుంటారు. ఈ కార్యక్రమంలో ఆడపిల్ల యొక్క ప్రాముఖ్యత, లింగ వివక్షత పై మనకు ఉన్నటువంటి అపోహలు తొలగించుట, ఆడపిల్లల సంరక్షణకు అందుబాటులో ఉన్నటువంటి అన్ని రకాల సదుపాయాలను మరియు వివిధ ప్రభుత్వ శాఖలలో ఆడపిల్లల సంరక్షణ కోసం ప్రభుత్వం ప్రవేశపెట్టిన వివిధ పథకాల గురించి వారి తల్లిదండ్రులకు వివరించి ఆ బిడ్డను సంపూర్ణ ఆరోగ్యంతో పాటుగా విద్యా బోధనలు నేర్పించుటకు మేము సైతం మీకు తోడుగా ఉన్నాము అనే భరోసాన్ని కల్పిస్తారని అన్నారు . తదుపరి ఈ సంబరాన్ని ఒక ఫోటోతో ముగిస్తారన్నారు. ఈ బిడ్డను ప్రభుత్వం ప్రవేశపెట్టిన తల్లి బిడ్డ ఎక్స్ ప్రెస్ 102 వాహనం ద్వారా వారి గ్రామంలోని స్వగృహానికి చేరుస్తారన్నారు. ఆడపిల్ల ఇంటి వద్ద ఆ గ్రామ పెద్దల సమక్షంలో ఎం ఎల్ హెచ్ పి, ఏఎన్ఎం , ఆశా కార్యకర్త, అంగనవాడి సిబ్బంది మరియు వాలంటరీల సమక్షంలో ఆ బిడ్డకు స్వాగతం పలుకుతూ ప్రభుత్వ ఆసుపత్రిలో జరుపుకున్న సంబరాలలో తీసిన ఫోటోను వారికి అందజేస్తారన్నారు.ఈ కార్యక్రమం యొక్క ముఖ్య ఉద్దేశం ఆడపిల్ల జననం తల్లిదండ్రులకు భారం కాదు, ఆడపిల్ల బంగారు భవిష్యత్తు కోసం మేము సైతం మీకు తోడుగా ఉన్నాము అనే భరోసాని వారికి కల్పించాలనేది ఉద్దేశం.

**బంగారుతల్లి పథకం అంటే ఏమిటి?**

బంగారుతల్లి పుట్టినప్పటి నుంచి గ్రాడ్యుయేషన్ పూర్తయ్యే వరకు ప్రతి ఇంట్లో ఆడబిడ్డను చూసుకోవాలన్నారు. ఆడబిడ్డ పుడితే ఆమె ఖాతాలో రూ.2,500 జమ చేస్తారు. టీకాల సమయంలో మొదటి 2 సంవత్సరాలకు రూ.1000 ఇవ్వబడుతుంది. స్త్రీలు & శిశు సంక్షేమం ఆంధ్రప్రదేశ్ బాలికా పిల్లల రక్షణ పథకం కోసం దరఖాస్తు చేసుకోండి. 3వ సంవత్సరం నుంచి బిడ్డకు 5 ఏళ్లు వచ్చే వరకు అంగన్‌వాడీల ద్వారా కుటుంబానికి ప్రతి సంవత్సరం రూ.1,500 అందజేస్తారు. పాఠశాలలో అడ్మిషన్ సమయంలో ఆమె ఒకటో తరగతి నుంచి ఐదో తరగతి వరకు చదివేందుకు ప్రతి సంవత్సరం రూ.2 వేలు, ఆరు నుంచి ఎనిమిదో తరగతి వరకు రూ.2,500, తొమ్మిది, పదో తరగతి వరకు రూ.3 వేలు అందజేస్తారు. ఇంటర్మీడియట్ చదివే బాలికలకు ప్రతి సంవత్సరం రూ.3,500, గ్రాడ్యుయేషన్ సమయంలో ఏడాదికి రూ.4,000 అందజేస్తారు.

**అర్హతలు**

ఐటీడీఏ ప్రాంతాలలో డెలివరీలు పరిగణించబడతాయి, ఇతర ప్రాంతాలలో రిజిస్ట్రేషన్ మాత్రమే అనుమతించబడుతుంది మరియు మొదటి మైలురాయి (ప్రోత్సాహకం చెల్లించబడదు) అప్‌లోడ్ కోసం ఉత్పత్తి చేయడానికి తప్పనిసరి పత్రాలు (జిరాక్స్ కాపీలు) రేషన్ కార్డు నకలు, ఆడపిల్ల/పురుషుల పుట్టిన తేదీ సర్టిఫికేట్ కాపీ, తల్లి/తండ్రి/సంరక్షకుని యొక్క బ్యాంక్ %ూ/ఎ% పాస్ బుక్ కాపీ (అదే క్రమంలో ముందు రెండోది లేకుంటే), ఆధార్ కార్డ్ కాపీ (బ్యాంక్ %ూ/ఎ%ని ఉత్పత్తి చేసిన వ్యక్తి), తల్లి లేదా సంరక్షక సంస్థ యొక్క నకలు ఏఎన్ఎం, మెడికల్ ఆఫీసర్ సంతకం చేసిన బంగారు తల్లి డేటా ఇన్‌పుట్ షీట్. తల్లి %డ% బిడ్డ కలిసి ఉన్న ఫోటో ఉండాలి. ఆమె తల్లి లేదా అత్తవారి కార్డులో ఉన్నట్లుగా ఏదైనా తెల్ల రేషన్ కార్డులో తల్లి పేరు తో ఉండాలి .తల్లికి రేషన్ కార్డు లేకుంటే తండ్రి రేషన్ కార్డు కూడా పరిగణించబడుతుంది. బంగారుతల్లి స్కీమ్ కోసం దరఖాస్తు చేయడానికి, అర్హత ఉన్న ఆడపిల్లల తల్లిదండ్రులు/సంరక్షకులు సంబంధిత అధికారులకు దరఖాస్తు ఫారమ్‌ను సమర్పించాలి. దరఖాస్తు ఫారమ్‌ను ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ వెబ్‌సైట్ నుండి డౌన్‌లోడ్ చేసుకోవచ్చు. దరఖాస్తు ఫారమ్‌ను ఆంధ్రప్రదేశ్ మహిళా మరియు శిశు సంక్షేమ శాఖ వెబ్‌సైట్ నుండి కూడా డౌన్‌లోడ్ చేసుకోవచ్చు. ఆంధ్రప్రదేశ్‌లో మే 1, 2016 తర్వాత పుట్టిన ఆడపిల్లలందరికీ ఈ పథకం వర్తిస్తుంది. పథకం యొక్క ప్రయోజనాలు నేరుగా తల్లి బ్యాంకు ఖాతాకు జమ చేయబడతాయి.

## నూతన సంవత్సరం క్యాలెండర్ ఆవిష్కరించిన : జూలకంటి బ్రహ్మారెడ్డి



కారంపూడి,మేజర్‌న్యూస్: కారంపూడి మండల టీడీపీ నాయకులకు ,కార్యకర్తలకు,ప్రజలకు మాచర్ల నియోజకవర్గ టీడీపీ ఇంఛార్జి జూలకంటి బ్రహ్మానందరెడ్డి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు.ఆదివారం మండల తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో వివిధ గ్రామాల టీడీపీ నాయకుల నూతన సంవత్సర క్యాలెండర్ ను బ్రహ్మా రెడ్డి ఆవిష్కరించారు.అనంతరం నూతన సంవత్సర కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా బ్రహ్మా రెడ్డి మాట్లాడుతూ నూతన సంవత్సరంలో అందరికీ మేలు జరగాలని అందరూ సుఖసంతోషాలతో వుండాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ మాచర్ల నియోజకవర్గం సమన్వయకర్త రామాంజనేయులు మండల అధ్యక్షుడు కృష్ణ బాబు టిడిపి పార్టీ అధ్యక్షులు కటికం బాలకృష్ణ తోట నరసింహారావు పలిశెట్టి శ్రీనివాసరావు రాము సురేష్ తదితరులు పాల్గొన్నారు మండల టీడీపీ,జనసేన నాయకులు,కార్యకర్తలు ,అభిమానులు పాల్గొన్నారు.

## ప్రతీ కుటుంబానికి భవిష్యత్తుకు గ్యారెంటీ కార్డు ఇవ్వాలన్న యరపతినేని



పిడుగురాళ్ల రూరల్, మేజర్‌న్యూస్: పట్టణంలోని టిడిపి కార్యాలయంలో మాజీ ఎమ్మెల్యే యరపతినేని శ్రీనివాసరావు అధ్యక్షతన మండలంలోని జానపాడు గ్రామ నాయకులు,కార్యకర్తలతో బాబు ష్యూరిటీ - భవిష్యత్తుకు గ్యారంటీ కార్యక్రమం పనితీరుపై,వారి గ్రామ సమస్యలపై సమీక్షా కార్యక్రమం నిర్వహించారు.ఈ సమీక్షలో భవిష్యత్తు గ్యారెంటీ పథకాలను ప్రజల్లోకి విస్తృతంగా తీసుకువెళ్లాలని,గ్యారెంటీ కార్డులను ప్రతి కుటుంబానికి అందజేసి,2024 లో తెలుగుదేశం పార్టీని అధికారంలోకి వస్తే, ఒక్కో కుటుంబానికి ఎన్ని పథకాలు వర్తిస్తాయో అందరికీ అర్థమయ్యే విధంగా వివరించి,ప్రతీ కుటుంబానికి గ్యారెంటీ కార్డు ఇవ్వాలని చెప్పి యరపతినేని గ్రామ నాయకులు,కార్యకర్తలకు పలు సూచనలు చెయ్యడం జరిగింది. గ్రామంలో ఉన్న సమస్యల గురించి అదేవిధంగా పార్టీ బలోపేతానికి అవసరమైన వివిధ అంశాలపై చర్చించడం జరిగింది.


## మాచవరం గ్రామ మాజీ సర్పంచ్ పోతిరెడ్డి కృష్ణారెడ్డి మృతి



నరసరావుపేట, మేజర్‌న్యూస్: రొంపిచర్ల మండలంలో మాచవరం గ్రామంలో ఆదివారం నరసరావుపేట నియోజకవర్గ టీడీపీ ఇన్-ఛార్జ్ చదలవాడ అరవింద బాబు పర్యటించారు.ఆ గ్రామంలో అనారోగ్యంతో మృతి చెందిన గ్రామ మాజీ సర్పంచ్,టీడీపీ సీనియర్ నాయకులు పోతిరెడ్డి కృష్ణారెడ్డి పార్థివ దేహాన్ని సందర్శించి నివాళులర్పించారు.ఆయన కుటుంబ సభ్యులను పరామర్శించి తమ ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు.ఈ సందర్భంగా డా??చదలవాడ అరవింద బాబు మాట్లాడుతూ గ్రామంలో టీడీపీకి వెన్నెముకగా ఉండి,పార్టీ అభివృద్ధికి, గ్రామ అభివృద్ధికి ఎంతో కృషి చేసిన కృష్ణారెడ్డి మృతి బాధాకమన్నారు.గ్రామ సర్పంచ్ గా గ్రామానికి చేసిన సేవలు మరువలేనివని అన్నారు.ఆయన మృతి టీడీపీకి తీరని లోటు అని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు పులిమి రామిరెడ్డి,కొల్లి బ్రహ్మయ్య, రొంపిచర్ల మండల పార్టీ అధ్యక్షుడు పులుకూరి జగ్గయ్య,మండల తెలుగు యువత అధ్యక్షుడు గాడిపర్తి సురేష్,మండల నాయకులు యాంపాటి కోటిరెడ్డి,పోతిరెడ్డి అంజిరెడ్డి,గాదె రాఘవ రెడ్డి,రామాంజనేయులు,క్లస్టర్ ఇన్-ఛార్జ్ కావూరి శ్రీనివాస్ రావు,బాబా వాలి,జాకీర్ తదితరులు పాల్గొన్నారు.

# వైయస్సార్సీపీతోనే ముస్లిం మైనారిటీలకు అభివృద్ధి

- జగన్మోహన్ రెడ్డికి అండగా ఉందాం
- మసీదు సమస్యలు ఉంటే ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్తాం
- వక్ఫ్ బోర్డ్ మైనార్టీ జోన్ ఇన్చార్జ్ ఎస్ కె ఇమామ్ హుస్సేన్




సత్తెనపల్లి రూరల్, మేజర్‌న్యూస్: జనహృదయనేత ,స్వర్గీయ వైయస్ రాజశేఖర్ రెడ్డి ముస్లిం మైనార్టీ సామాజిక వర్గాన్ని రిజర్వేషన్లు కల్పిస్తే ఆయన తనయుడు వైయస్ జగన్మోహన్ రెడ్డి అంతకు మించిన రాజకీయ సముచిత స్థానం కల్పించారని వైఎస్ఆర్ సిపికి మనం అండగా ఉండాల్సిన అవసరం ఉందని వక్ఫ్ బోర్డు మైనార్టీ జోనల్ ఇంచార్జ్ ఎస్ కె హిమామ్ హుస్సేన్ స్పష్టం చేశారు. ఆదివారం నియోజవర్గ వైఎస్ఆర్సిపి కార్యాల యంలో జరిగిన ముస్లిం మైనార్టీ నేతల సమావేశంలో ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొని ప్రసంగించారు .ఈ సందర్భంగా హుస్సేన్ మాట్లాడుతూ యువ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి పరిపాలనలో ముస్లిం మైనార్టీలపై వేధింపులు లేకుండా సముచిత గౌరవాన్ని అందిస్తున్నారన్నారు. నియామక పదవుల్లోనూ మనకు అవసరమైన స్థానం కల్పిస్తున్నారని గుర్తు చేశారు. రాష్ట్ర జవనరుల శాఖ మాత్యులు అంబటి రాంబాబు సహకారంతో ఈద్గా ప్రహరీ గోడకు నిధులు సమీకరించు కోవటం, రూ. కోట్ల విలువైన స్థలాన్ని మసీదుకు సేకరించుకోవడం జరిగిందన్నారు. అక్కడ జగన్మోహన్ రెడ్డికి ,ఇక్కడ అంబటికీ అండగా ఉందామని అని పిలుపునిచ్చారు. మసీదు తల ఉన్న సమస్యలను ముజావర్లు లిఖితపూర్వకంగా అభ్యర్థిస్తే ప్రభుత్వం దృష్టి తీసుకెళ్లి సత్తార్ వాటిని పరిష్కరించేందుకు కృషి చేస్తామని హైస్సేన్ వివరించారు. సమావేశంలో మున్సిపల్ వైస్ చైర్మన్ షేక్ నాగూర్ మీరాన్ , పట్టణ పార్టీ అధ్యక్షులు సహారా మౌలాలి, వైఎస్ఆర్సిపి సోషల్ మీడియా పల్నాడు జిల్లా కోకన్వీనర్ ఎస్ కే జానీ, యూనస్, నాగూరు భాష, హుస్సేన్ ,గని, సలీం, అబ్దుల్ రెహమాన్,సుభాని, ఖలీల్ ముక్తార్ తదితరులు ఉన్నారు.

## యరపతినేనికి కరవాలం బహుకరించిన మైనార్టీ అధ్యక్షుడు అమీర్ అలీ



పిడుగురాళ్ల టౌన్, మేజర్‌న్యూస్: బాబు షూరిటీ భవిష్యత్తు గ్యారెంటీ కార్యక్రమంలో భాగంగా పిడుగురాళ్ల పట్టణంలోని 3వ వార్డులో మాజీ శాసనసభ్యులు యరపతినేని శ్రీనివాసరావు, జనసేన నాయకులు, తెలుగుదేశం పార్టీ నాయకులు పర్యటించిన సందర్భంగా వార్డులోని ప్రజలు బ్రహ్మరథం పట్టారు. 3 వ వార్డులోని పల్నాడు జిల్లా మైనార్టీ అధ్యక్షులు సయ్యద్ అమీర్ అలీ గృహానికి యరపతినేని విచ్చేసినప్పుడు కుటుంబ సభ్యులు సాదరంగా ఆహ్వానించి సత్కరించి కరవాలం బహుకరించారు. రాష్ట్రంలో ఈ దుష్ట వైసీపీ పాలన సాగిస్తున్న అరాచకాల, అక్రమాలపై సైన్యాధ్యక్షుడుగా మీరు ముందుండి పోరాడాలని, మీకు మేమందరం సైనికుల్లాగా తోడుంటామని, త్వరలోనే దుష్ట పాలన అంతం అవ్వాలని, రాష్ట్రం సుభిక్షంగా ఉండాలంటే చంద్రబాబు నాయుడు ముఖ్యమంత్రిగా రావాలని, గురుజాల నియోజకవర్గ అభివృద్ధి చెందాలంటే బీసీ, ఎస్సీ ,ఎస్టీ, మైనార్టీల అభివృద్ధి జరగాలంటే, మనందరి పిల్లల భవిష్యత్తు బాగుండాలంటే మీరు శాసన సభ్యులుగా గెలుపొంది తెలుగుదేశం పార్టీ అధికారంలోకి రావాల్సిన అవసరం ఎంతైనా ఉందనిఅన్నారు. ఈ కార్యక్రమంలో యరపతినేని శ్రీనివాసరావు, తురక వీరాస్వామి, పాండురంగ శ్రీను, పణితి రవి, కనిగిరి శ్రీను, కామిశెట్టి రమేష్ ,దూదేకుల ఖాసీం సైదా ,వడ్డవల్లి సాంబశివ రావు, పిల్లి చెన్నారావు, షేక్ ఫరీద్ మేస్త్రి, షేక్ సైదా, డాక్టర్ వలి, వాయిరి ప్రసాద్, యరగాని లడ్డు, యడవల్లి కొండలు, జొన్నలగడ్డ శ్రీను, వాచర్ బుడే, వల్లెపు రామ కృష్ణ, చేగు రమేష్ ఖాసీం సైదా, మొహమ్మద్ అలి ,అబ్దుల్ రసూల్ పాల్గొన్నారు.

# ఎమ్మెల్యే మహేష్ రెడ్డిని కలిసిన బ్రాహ్మణ సేవా సంఘం



గురజాల, మేజర్‌న్యూస్: గురజాలలో బ్రాహ్మణ కమ్యూనిటీ హాల్ నిర్మాణం స్థలం కొరకు శాసన సభ్యులు కాసు మహేష్‌రెడ్డిని ఆదివారం నరస రావుపేటలోని ఆయన స్వగృహం లో గురజాల బ్రాహ్మణ సేవా సం ఘం సభ్యులు కలసి విన్నవించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మహేష్ రెడ్డి సానుకూలంగా స్పందించారు. నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో సం ఘం అధ్యక్ష కార్యదర్శులు రెం టాల నాగేశ్వర రావు, మద్దాలి రాంబాబు ఉపాధ్యక్షులు టి ఎల్ ఎన్ ప్రసాద్, కోశాధికారి ఎన్ సుబ్రహ్మ ణ్యం, న్యాయ వాది డివి రాధాకృష్ణమూర్తి, స్వర్ణ లక్ష్మణ్, గాదే కృష్ణయ్య తదితరులు పాల్గొన్నారు. పల్నాడు జిల్లా బ్రాహ్మణ సంక్షేమ సమాఖ్య ఆత్మీయ సమావేశం నరసరావు పేటలోని పద్మాలయ కాంప్లెక్స్ లో ఆదివారం నిర్వహించారు బ్రాహ్మణ సేవా సంఘం సభ్యులు పాల్గొన్నారు.

## రాష్ట్రస్థాయి క్రికెట్ టోర్నమెంట్ ను ప్రారంభించిన డి.ఎస్.పి ఆదినారాయణ





సత్తెనపల్లి ప్రతినిధి, మేజర్‌న్యూస్: అంజి మెమోరియల్ రాష్ట్రస్థాయి క్రికెట్ టోర్నమెంట్ ను డి.ఎస్.పి ఆదినారాయణ, హాస్పటల్ అభివృద్ధి కమిటీ డైరెక్టర్ కొత్త రామకృష్ణ ప్రారంభించారు. నిర్వాహకులలో ఒకరైన నంబూరు అనిల్ కుమార్ మాట్లాడుతూ... ఆంజనేయులు మా తోటి ఆటగాడని, తను అకాలంగా మరణించటంతో ప్రతి సంవత్సరం అంజి గుర్తుగా క్రికెట్ టోర్నమెంట్ నిర్వహిస్తామని తెలిపారు. ఈ పోటీలలో విజయం సాధించిన వారికి మొదటి బహుమతి 50 వేల రూపాయలు, రెండో బహుమతి 30 వేల రూపాయలు, మూడో బహుమతి పదివేల రూపాయలు, దీంతో పాటు బెస్ట్ బౌలర్ బెస్ట్ బ్యాట్స్మెన్ మ్యాన్ ఆఫ ద మ్యాచ్ లు కలవని నిర్వాహకులు తెలియజేశారు. డీఎస్పీ ఆదినారాయణ మాట్లాడుతూ... క్రికెట్ అనేది చాలా ఉత్సాహకరంగా ఆడుతున్న ఆటగా తెలియజేశారు. ప్రతి ఒక్కరూ క్రీడా స్ఫూర్తిని ప్రదర్శించి ఎలాంటి గొడవలు లేకుండా మంచి వాతావరణంలో ఈ టోర్నమెంట్ కండక్ట్ చేయాలని నిర్వాహకులకు తెలియజేశారు. హాస్పిటల్ అభివృద్ధి కమిటీ డైరెక్టర్ కొత్త రామకృష్ణ మాట్లాడు తూ....క్రికెట్ అంటే చిన్ననాటి నుంచి చాలా ఇష్టమని, అదే విధంగా క్రీడల్ని ప్రోత్సహి స్తున్నటువంటి వారంటే మరి ఇష్టమని, ప్రతి సం వత్సరం పేద క్రీడాకారులకు కిట్లు టీ షర్ట్స్ పంపి ణీ చేస్తానని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో నిర్వాహకులు మచ్చ తిరుపతిరావు, క్రాంతి కిరణ్, ఉపాసి రవి కొండలు, నవీన్ కుమార్, అఖిల్, అల్తా ఫ్, శాంతి కిరణ్ అంజి కుటుంబ సభ్యులు, క్రీడా కారులు పాల్గొన్నారు.

## అయ్యప్ప స్వామి దేవాలయానికి స్థలం కేటాయించండి: అచ్చంపేట గ్రామస్తులు



పెదకూరపాడు, మేజర్‌న్యూస్: అచ్చంపేటలోని అయ్యప్పస్వామి ఆలయ సేవా సమితి వారు ఆదివారం పెదకూరపాడు శాసనసభ్యులు నంబూరు శంకరరావు ని గుంటూరులోని ఎమ్మెల్యే నివాసంలో మర్యాదపూర్వకంగా కలిసి ఎమ్మెల్యే ని శాలువాతో సత్కరించారు. అచ్చంపేటలో అయ్యప్ప స్వామి దేవాలయ నిర్మాణానికి స్థలం కేటాయించాలని విన్నవించారు. సానుకూలంగా స్పందించిన ఎమ్మెల్యే సాధ్యాసాధ్యాలు పరిశీలించి స్థల కేటాయింపు జరిగే విధంగా చూస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో అచ్చంపేట అయ్యప్ప స్వామి ఆలయ కమిటీ సభ్యులు, వైకాపా స్థానిక నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## వేడుకల పేరుతో అల్లర్లకు పాల్పడితే కఠిన చర్యలు



కారంపూడి, మేజర్‌న్యూస్: కారంపూడి నూతన సంవత్సర వేడుకల పేరుతో గుం పులు, గుంపులుగా తిరుగుతూ అల్లర్లకు పాల్పడితే అటువంటి వారిపై కఠిన చర్యలు తీసుకుంటా మని కారంపూడి సిఐ జయ కుమార్ అన్నారు 2024 నూతన సంవత్స రాన్ని పురస్కరిం చుకొని ఆదివారం డిసెంబ ర్ 31 అనగా ఈరోజు రాత్రి నుండి వేడు కలు ప్రారంభం కానున్న నేపథ్యంలో సిఐ పలు జాగ్రత్తలను సూచించారు. అందరూ కుటు ంబ సమేతంగా వారి నివాస గృహాల్లో నూతన సంవత్సర వేడుకలను జరు పుకోవాలని సూచించారు. నూతన సంవత్సర వేడుకలు అంటూ సైలెన్స ర్లు తీసేసి బైక్ లు నడిపినా, త్రిబుల్ రైడింగ్ చేసినా చట్టపరమైన చర్యలు తీసుకుంటామన్నారు. ప్రజా జీవనానికి ఆటంకం కలిగించకుండా నూతన సంవత్సర వేడుకలు జరుపుకోవాలని కారంపూడి . దుర్గి రెంటచింతల పరిధిలోని గ్రామాల్లో విస్తృతంగా గస్తీలు ఏర్పాటు చేశామని నిబంధనల ను ఎవరు అతిక్రమించినా ఉపేక్షించేది లేదని హెచ్చరించారు. నియోజక వర్గ ప్రజలకు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేస్తున్నట్లు చెప్పారు.

## తెదేపా పార్టీలోకి చేరిన వైకాపా కుటుంబాలు



పెదకూరపాడు, మేజర్‌న్యూస్: అమరావతి మండల పరిధిలోని జూపూడి గ్రామం నుండి ఆదివారం పెదకూరపాడు నియోజకవర్గ మాజీ శాసన సభ్యులు డాక్టర్ కొమ్మాలపాటి శ్రీధర్ అధ్వర్యంలో 5 కుటుంబాలకు చెందిన సభ్యులు వైసీపీ నుండి తెలుగుదేశం పార్టీ లోకి చేశారు. పెద్దకూరపాడు మాజీ ఎమ్మెల్యే కొమ్మాలపాటి శ్రీధర్ వారికి పార్టీ కండువాలు కప్పి సాదరంగా పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా శ్రీధర్ మాట్లాడుతూ రాష్ట్రంలో వైకాపా అనుసరిస్తున్న అరాచక పాలన వల్ల విసుగు చెంది ప్రజలు తెదేపాలోకి వలసలు వస్తున్నారని తెలిపారు. పార్టీలోకి చేరిన వారందరూ తెలుగుదేశం పార్టీ విజయానికి కృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో ఆయన వెంట తెదేపా నాయకులు కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు.

# నూతన వెంచర్ ను ప్రారంభించిన ఎమ్మెల్యే నంబూరు



పెదకూరపాడు, మేజర్‌న్యూస్: నియోజకవర్గ కేంద్ర మైన పెదకూరపాడులో విజయ చందన డెవలపర్స్ ప్రొప్రైటర్ పులివర్తి రత్నబాబు వేసిన నూతన వెం చర్ ను నరసరావుపేట ఎంపీ లావు కృష్ణదేవ రా యలు, పెదకూరపాడు శాసనస భ్యులు నంబూ రు శంకరరావు , వారి సతీమణి శ్రీమతి నంబూరు వసంతకుమారి ప్రారంభిం చారు. అనంతరం బ్రోచర్ ను రిలీజ్ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మె ల్యే మాట్లాడుతూ అమరావతి రాజధానికి అతి సమీ పంలో అమరావతి సత్తనపల్లి పట్టణాల మధ్య కాల చక్ర రహదారికి పక్కనే అత్యంత నాణ్యతా ప్రమా ణాలతో కూడిన లాండ్ అప్రూవల్ కలిగి అన్ని సౌక ర్యాలతో వెంచర్ను అందుబాటులో ఉంచటం ఎంత హర్షనీ యమని అన్నారు. పేద మధ్యతరగతి వారి కి కూడా అందుబాటులో ఉండే విధంగా ప్లాట్ లను వేయటం అభినందనీయం అని పులివర్తి రత్నబాబు ను అభినందించారు ఈ కార్యక్రమంలో ఎంపీపీ బెల్లంకొండ మీరయ్య, నిమ్మ విజయ సాగర్ బాబు, మేకల హనుమంత రావు ,జ్వాలా నరసింహారావు, షేక్ మస్తాన్, కాలువ సాంబిరెడ్డి తదితర నియోజ కవర్గ, స్థానిక వైకాపా నేతలు, అన్ని గ్రామాల ప్రజలు పాల్గొన్నారు.

## ముప్పాళ్ళపై ఎమ్మెల్యే వ్యాఖ్యలు సరికాదు: జీవి



వినుకొండ, మేజర్‌న్యూస్: తమ న్యాయమైన డిమాండ్లను పరిష్కరించాలని రాష్ట్రవ్యాప్తం గా అంగన్వాడీలు చేస్తున్న సమ్మెకు మద్దతు గా వచ్చి మాట్లాడిన సిపిఐ రాష్ట్ర సహాయ కార్యదర్శి ముప్పాళ్ళ నాగేశ్వరరావు పై ఎమ్మెల్యే, తన అనుచరులు చేస్తున్న అనుచిత వ్యాఖ్యలు, దిష్టిబొమ్మ దగ్ధం సంఘటన సరైన విధానం కాదని పల్నాడు జిల్లా టిడిపి అధ్యక్షులు మాజీ ఎమ్మెల్యే జీ.వీ.ఆంజ నేయులు ఆదివారం ఖండించారు. ఎమ్మెల్యే కి వినతిపత్రం కార్యక్రమంలో భాగంగా అంగన్వాడీలు ఎమ్మెల్యే బొల్లా బ్రహ్మనాయుడు ఇంటి వద్దకు వస్తే వారిని రానివ్వకుండా పోలీసులు చేత అడ్డుకొని, అంగన్వాడీలు, కార్మిక సంఘ నాయకుల పట్ల దురుసుగా వ్యవహరించి దుర్భాషలాడి ఘర్షణ వాతావరణం సృష్టించిన ఎమ్మెల్యే తీరును ఖండించిన వారిపై తన అనుచరులతో దిష్టిబొమ్మలు దగ్ధం చేయించడం ఎమ్మెల్యేకి తగదని, న్యాయమైన పోరాటాలకు మద్దతిస్తే అధికారాన్ని అడ్డం పెట్టుకొని ఎమ్మెల్యే బొల్లా బ్రహ్మనాయుడు చేస్తున్న దౌర్జన్యం అప్రజాస్వామికమన్నారు.వినుకొండలో ఎమ్మెల్యే వ్యవహరిస్తున్న తీరును ప్రజాస్వామిక వాదులు అందరూ ఖండించాలని ఆయన కోరారు. అంగన్వాడీల పోరాటానికి, వారి అండగా నిలుస్తున్న ప్రజా సంఘాలు, కార్మిక సంఘాలకు టిడిపి మద్దతుగా నిలుస్తుందని ఆయన తెలిపారు.

## శివమ్మకు నివాళులు అర్పించిన రాజేష్ నాయుడు



చిలకలూరిపేట రూరల్, మేజర్ న్యూస్: మండలంలోని యడవల్లి గ్రామంలో కీర్తిశేషులు గాయాల మూర్తి భార్య గాయాల శివమ్మగారు శనివారం రాత్రి కన్నుమూశారు. విషయం తెలుసుకున్న వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ చిలకలూరిపేట నియోజకవర్గ సమన్వయకర్త రాజేష్ నాయుడు ఆదివారం యడవల్లి గ్రామానికి వెళ్లి శివమ్మ పార్థీవ దేహాన్ని సందర్శించి నివాళులర్పిం చారు. కుటుంబ సభ్యులను పరామ ర్శించి సానుభూతి తెలిపారు. గాయాల నాని, యశ్వంత్ కుమార్, గాయాల లక్ష్మయ్య, గాయాల కొండలు, గాయాల సుధీర్, గాయాల వెంకట్రావు, గాయాల శివయ్య, గాయాల శంకర్, పెద్దిశెట్టి శ్రీనివాసరావు, మిరియాల సురేష్, మునిసిపల్ వైస్ చైర్మన్ కొలిశెట్టి శ్రీనివాసరావు, పట్టణ వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు పఠాన్ తలహాఖాన్, మైనార్టీ సెల్ అధ్యక్షులు బేరింగ్ మౌలాలి, పంగులూరు వెంగళ రాయుడు, మాజీ కౌన్సిలర్ సాపా సైదా వలి తదితరులు పాల్గొన్నారు.

# రైతులకు నష్టపరిహారం చెల్లించాలి: మాజీ ఎమ్మెల్యే డాక్టర్ కొమ్మలపాటి




పెదకూరపాడు, మేజర్‌న్యూస్: రైతుల కు తక్షణమే నష్టపరిహారం చెల్లించా లని నీళ్లు అందించి రైతాంగాన్ని ఆదు కోవాలని మాజీ ఎమ్మెల్యే డాక్టర్ కొమ్మలపాటి శ్రీధర్ అన్నారు. ఆది వారం అచ్చంపేటలో టిడిపి నాయ కుడు వెనిగళ్ళ కోటయ్య ఇంటి వద్ద విలేకరులతో మాట్లాడారు. వైసీపీ ప్రభుత్వానికి కళ్ళుండి చూడలేని కబో దిగా మారిందన్నారు. రైతాంగం అనే క కష్టనష్టాలు ఎదుర్కొంటూ అప్పుల్లో కూరుకు పోయారని అన్నారు. కాటన్ కార్పొరేషన్ ద్వారా పత్తిని కొనుగోలు చేయాల్సిన ప్రభుత్వం నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరిస్తుందని తెలి పారు. దళారీ వ్యవస్థను ప్రోత్సహి స్తుందన్నారు. రైతులపై ప్రేమ లేదని రైతులని విద్యార్థులను దగా చేసింది జగన్మోహన్ రెడ్డి అని విమర్శించారు. నేనున్నాను, నేను కన్నాను అంటూ ఆర్భాటంగా ప్రకటిస్తూ రైతాంగానికి మేలు చేస్తాడని ఆశించారని, కానీ అందరి ఆశలు అడియాశలు అయ్యా యి అన్నారు. అంగనవాడీ వ్యవస్థ, కార్మికులు అనేక ఇబ్బందులు పడు తున్నారన్నారు. పేదల పార్టీ అంటూ గొప్పలు చెప్పుకొని ముందుకు వచ్చి అదే పేదలపై ధరలను రుద్దుతూ వారిని అనేక ఇబ్బందులు పాలు చేస్తున్నాడని విమర్శించారు. ఆయన ఆలోచనలన్నీ దోపిడి పైనే ఉన్నాయని రాష్ట్రంలో వైసీపీలో కుమ్ములాటలు బహిర్గతమవుతున్నాయని అన్నారు. రాష్ట్రంలోని ఎమ్మెల్యేలు చివరికి మం త్రులు కూడా ముఖం చాటే స్తున్నా రని రాబోవు రోజుల్లో ప్రజలు న్యాయాన్ని నిర్ణయిస్తారని తెలిపారు. వైసిపి నాయకులు నియోజకవర్గంలో భ్రాంతిలో భ్రమలో ఉన్నారని ఎద్దేవా చేశారు. స్థానిక ఎమ్మెల్యే భయపడు తూ గ్లోబల్ ప్రచారాలు చేస్తున్నారని విమర్శించారు. కొద్ది రోజుల్లో సరి యైన సమాధానం వస్తుందని రాబో వు ఎన్నికల్లో వార్ వన్ సైడ్ అవుతుం దని కొమ్మలపాటి శ్రీధర్ ధీమా వ్యక్తం చేశారు. ఈ సమావేశంలో మండల పార్టీ అధ్యక్షుడు నందిగం ఆశీర్వాదం బత్తుల శ్రీనివాసరావు వెనిగండ్ల కోటయ్య మొక్కపాటి గిరి బాబు, తిరువాయి పాటి ఆంజనే యులు, షేక్ కాసుల పొన్నే కంటి రవి చల్ల అనుపమ కల పసుపులేటి పాపిరెడ్డి నెల్లూరు వెంకటయ్య రేపుడి తామస్ నల్లబోతు హరిబాబు సందె పోగు స్వామియే లు కొమ్మ వరపు దిబ్బయ్య యేసు పోగు నాగయ్య తెల్లపాటి లక్ష్మీనారాయణ తాళ్లూరి రాంబాబు సంపంగి రాంబాబు మేకల వెంకట్రావు కోట చంటి తదితరులు పాల్గొన్నారు.

## సాగర్‌లో పర్యాటకుల సందడి



విజయపురిసౌత్, మేజర్‌న్యూస్: ప్రపంచ పర్యాటక కేంద్రమైన నాగార్జున సాగర్, విజయపురిసౌత్ లో ఆదివారం పర్యాటకుల సందడి నెలకొంది. సెలవు దినంతో పాటు నూతన సంవత్సరం కావడంతో రెండు తెలుగు రాష్ట్రాల ప్రజలు భారీగా సాగర్ ను సందర్శించారు.స్థానిక లాంచీ స్టేషన్ నుంచి లాంచీ లలో పర్యాటకులు కొండకు చేరుకొని మ్యూజియంలో ఉన్న బుద్ధిని ప్రతిమ లు,రాతి పనిముట్లు, మట్టి కుండలు,9 అడుగుల బుద్ధుని పాలరాతి విగ్రహం, మహాస్థూపం, అశ్వమేధయాగశాల,స్నానాల గట్టు, బోది వృక్షాన్ని సందర్శిం చారు.అనంతరం పర్యాటక ప్రాంతాలైన అనుపు,ఎత్తిపోతలను తిలకించారు.

## వినుకొండ నియోజకవర్గ ప్రజలకు నూతన సంవత్సర శుభాకాంక్షలు: జీవి



వినుకొండ, మేజర్‌న్యూస్: నూతన సంవత్సరం 2024 లోకి అడుగుపెడుతున్న సందర్భంగా పల్నాడు జిల్లా టిడిపి అధ్యక్షులు మాజీ ఎమ్మెల్యే జీ.వి ఆంజనేయులు వినుకొండ నియోజకవర్గ ప్రజలందరికీ నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. 2024 సంవత్సరం లో ప్రతి కుటుంబం ఆయురారోగ్యాలతో సుఖ సంతోషాలతో అభివృద్ధి చెందాలని ఆయన కోరారు.

## రాష్ట్ర ప్రజలకు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపిన మర్రి రాజశేఖర్



చిలకలూరిపేట, మేజర్‌న్యూస్: రాష్ట్ర ప్రజలకు నియోజకవర్గ ప్రజలకు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపిన మర్రి రాజశేఖర్.2024 నూతన సంవత్సరమునకు స్వాగతం పలుకుతూ నేడు ఉదయం 10గంటలకు ఎమ్మెల్సీమర్రి రాజశేఖర్ నివాసంలోబారీగా కేక్ కటింగ్ కార్యక్రమములు ఏర్పాటు చేయడం జరిగింది. పార్టీ నాయకులు, కార్యకర్తలు మరియు అభిమానులు తప్పక పాల్గొనవలసినదిగా కోరుచున్నాము.

## పార్టీ కార్యకర్త మృతి పార్థివ దేహాన్ని సందర్శించి నివాళులర్పించిన మల్లెల రాజేష్ నాయుడు



చిలకలూరిపేట మేజర్‌న్యూస్: చిలకలూరిపేట పట్టణంలోని 7వ వార్డు వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కమాల్ భాషా అన్నయ్య కుమారుడు దరియావలి శనివారం రాత్రి అనారోగ్యంతో మృతి చెందాగా. విషయం తెలుసుకున్న వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ చిలకలూరిపేట నియోజకవర్గ సమన్వయకర్త మల్లెల రాజేష్ నాయుడు ఆదివారం పట్టణంలోని కృష్ణారెడ్డి డొంక ప్రాంతంలో ఉన్న దరియావలి నివాస గృహానికి వెళ్లి ఆయన పార్థివ దేహాన్ని సందర్శించి నివాళులర్పించారు. పిన్నవయసులోనే దరియావలి మృతి చెందటం పట్ల విచారం వ్యక్తం చేశారు. అనంతరం దరియావలి కుటుంబానికి అండగా ఉంటానని భరోసా ఇచ్చారు. వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ పట్టణ క్లస్టర్ -1 అధ్యక్షులు పఠాన్ తలహాఖాన్, మైనార్టీ సెల్ అధ్యక్షులు బేరింగ్ మౌలాలి, వార్డు పార్టీ అధ్యక్షులు కమాల్ భాషా, కౌన్సిలర్ చెమిటిగంటి పార్వతీదేవి, మునిసిపల్ వైస్ చైర్మన్ కొలిశెట్టి శ్రీనివాసరావు, వార్డు నాయకులు భాషా,అల్లా బక్షు, శ్రీనివాస్ తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

## నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపిన మక్కెన



వినుకొండ, మేజర్‌న్యూస్: ఏనుగుపాలెం రోడ్డు రైల్వేస్టేషన్ గేటు వద్ద గల నిరాశ్రయులైన వృద్ధశయంలో ఎం. ఎల్. ఫౌండేషన్ అధ్యక్షుడు గుద్దేటి. చందు, అధ్వర్యంలో ఏర్పాటుచేసిన కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా వైఎస్ఆర్ పార్టీ సీనియర్ నాయకులు మాజీ శాసనసభ్యులు మక్కిన మల్లికార్జునరావు పాల్గొని వృద్ధులకు భోజనం , పండ్లు దుప్పట్లు ఇవ్వటం జరిగినది. మక్కేన మల్లికార్జున రావు మాట్లాడుతూ నేటి సమాజంలో వృద్ధులను సమదృష్టి సమభావం ప్రేమతో వారితో మెలగాలని వారిని ఘనంగా దుశ్యాలవలతో సత్కరించారు అలానే ఫౌండేషన్ అధ్యక్షుడు చందును అభినందిస్తూ నిర్వాహకులకు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు . కార్యక్రమంలో రెడ్డి వెంకటరత్నం గుడివాడ గురునాథం గంట భాష నాగూర్ భాష గంట ఇబ్రహీం ఎం. ఎల్. ఫౌండేషన్ సభ్యులు పాల్గొన్నారు.

## జనసేన పార్టీ తరపున నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపిన తోట రాజా రమేష్



చిలకలూరిపేట, మేజర్‌న్యూస్: జనసేన పార్టీ తరపున నియోజకవర్గ ప్రజలకు జిల్లా ప్రజలకు జనసేన పార్టీ నియోజకవర్గ సమన్వయకర్త తోట రాజ రమేష్ శుభాకాంక్షలు అదేవిధంగా చిలకలూరిపేట నియోజకవర్గ ప్రింట్ అండ్ ఎలక్ట్రానిక్ మీడియా మిత్రులకు నా నమస్కారాలు. రేపు నూతన సంవత్సర సందర్భంగా చిలకలూరిపేట జనసేన పార్టీ ఆధ్వర్యంలో గనపవరం గ్రామంలోని మండల లేని వారి ఫంక్షన్ హాల్ నందు నూతన సంవత్సర వేడుకలు నిర్వహించడం జరుగుతుంది. కావున ఈ కార్యక్రమానికి ప్రతి ఒక్కరు వచ్చి జనసేన పార్టీ నూతన సంవత్సర వేడుకలలో పాల్గొనవలసిందిగా కోరుచున్నాము.

# ముస్లిం చైతన్య పోరాట సమితి ఆత్మీయ సమావేశం



వినుకొండ, మేజర్‌న్యూస్: పట్టణంలోని కారంపూడి రోడ్డు బృందావన్ గార్డెన్ నందు,ముస్లిం చైతన్య పోరాట సమితి,ఆత్మీయ సమావేశం ఘనంగా జరిగింది. కార్యక్రమం ఉద్దేశించి వ్యవస్థాపక అధ్యక్షులు షేక్ బాజీద్ అధ్యక్షత వహించి నియోజకవర్గ మరియు పట్టణ పరిధిలోని సుమారు 70 మందితో ఆత్మీయ సమావేశం ఏర్పాటు చేసి ముస్లిం సమాజం విద్యాపరంగా, సామాజికప ́రంగా, ఆర్థికపరంగా రాజకీయపరంగా,మరియు అనేక విధాలుగా వెనుకబాటుకు గురవుతుంది అని ఆవే దన వ్యక్తం చేశారు.ఏ రాజకీయ పార్టీ అధికారంలో ఉన్న ముస్లిం సమాజం ఓటు బ్యాంకు గానే ఉపయోగించుకుంటున్నారు అని, తమకు అందా ల్సిన ఫలాలను అందకుండా చేస్తూ ముస్లిం సమా జానికి తీవ్ర అన్యాయం చేస్తున్నారని వ్యక్తం చేశా రు.అన్యాక్రాంతమైన వక్ఫ్ ఆస్తులు తిరిగి చేజిక్కిం చుకుంటే ప్రభుత్వం తరఫున నిధులు వచ్చిన రాకున్న ఎన్నో అభివృద్ధి కార్యక్రమాలు చేసుకుం టూ ఆదాయ వనరులుగా మార్చుకోవచ్చని తెలిపారు.అదేవిధంగా ఒక రాజకీయ శక్తిగా మారాలి అని పిలుపునిచ్చారు, త్వరలో కొన్ని వేల మందితో ఏర్పాటు చేయబోయే ముస్లిం చైతన్య పోరాట సమితి బహిరంగ సభను జయప్రదం చేయాలి అని పిలుపునిచ్చారు.ముఖ్య అతిథిగా విచ్చేసిన ఎన్ రాం బాబు యాదవ్,మా ట్లాడుతూ నవాబుల పాలన లో ముస్లిం రాజులు పాలించిన విధానం, వారు ఏర్పాటు చేసిన చారిత్రాత్మక కట్టడాలు, మరియు వారి యొక్క పోరాట స్ఫూర్తితో వినుకొండ ముస్లిం సమాజం అంచలంచలుగా ఎదిగి అన్ని రంగాల్లో అగ్రస్థానంలో ఉండాలని అన్నారు.ముస్లిం చైతన్య పోరాట సమితి తరుపు నుంచి రానున్న రోజుల్లో కొన్ని వేల మందితో ఒక బహిరంగ సభ ఏర్పాటు అవ్వాల్సిన ఆవశ్యకత ఉంది అని తెలిపారు. కార్యక్రమంలో కలాముద్దీన్, అయాజ్,ఖాసీం,నబి, వలివుల్లా,ఖాదర్ వలీ,కరీం, మస్తాన్ వలి, ఎన్.రాంబాబు యాదవ్, రమేష్, అక్బర్ బాషా,నాసర్‌వలి పాల్గొన్నారు.

## 20వ రోజుకు చేరిన అంగనవాడి సమ్మె



వినుకొండ, మేజర్‌న్యూస్: అంగనవాడి సమ్మె ఆదివారం నాటికి 20వ రోజుకు చేరుకున్నాయి . శిబిరం వద్ద ఆటపాట కార్యక్రమం లో భాగంగా కర్నూలు గుంటూరు రహదారిపై అంగన్వాడి సమ్మెకు మద్దతుగా కార్య కర్తలు కుర్చీలాటలు నిర్వహిం చారు . సమ్మెకు మద్దతుగా ఎస్ టి యు పల్నాడు జిల్లా ఏపీ ప్రధాన కార్యదర్శి చంద్రజిత్తు యాదవ్, ఈ రామకోటయ్య పల్నాడు జిల్లా కార్య దర్శి ఎం. మరియదాసు, అదనపు జిల్లా కార్యదర్శి ప్రకాష్ ,హాజరై మాకు మద్దతు తెలియజేశారు. రామ కోటయ్య, మాట్లాడుతూ ఆడవాళ్లు ఇల్లు వాకిలి కుటుంబం వదిలి 20 రోజులుగా సమ్మె చేస్తుంటే ప్రభుత్వం ఇంతవరకు స్పందించకపోవడం దారుణం అన్నారు 26 వేల కనీస వేతనం 35 వేల వస్తున్న వారి కంటే తక్కువే అన్నారు చంద్రజిత్తు యాదవ్ మాట్లా డుతూ పిల్లలను ఇంట్లో భరిం చడం కష్టం అలాంటిది 25 మందిని భరించడం అని అలాంటిది వాళ్లకు కనీస వేతనం 26 వేల జీతం ఇవ్వడం న్యాయం అన్నారు . కార్యక్రమంలో సిఐటియు జిల్లా కోశాధికారి ఏ ఎల్ ప్రసన్నకుమారి సెక్టార్ లీడర్లు మున్ని, పి. ఉమాశంకరి, నాగజ్యోతి, ఏసు మాణిక్యం, హరిత, జి. పద్మ, తది తరులు పాల్గొని నిరసన తెలిపారు.

## వాసవి జిల్లా బెస్ట్ గవర్నర్ గా విజయలక్ష్మి



వినుకొండ, మేజర్‌న్యూస్: వాసవి క్లబ్స్ ఇంటర్నేషనల్ ఆధ్వర్యంలో శనివారం విజయవాడ లోని ఎ ప్లస్ కన్వెక్షన్ లో జరిగిన "విజయభేరి అవార్డ్స్" కార్యక్రమంలో డిస్ట్రిక్ట్ వి 204 ఏ జిల్లా గవర్నర్ వి యన్ డైమండ్ కే సీ జీ ఎఫ్ ఖజ్జాయం విజయలక్ష్మి సుబ్బారావు బెస్ట్ గవర్నర్ గా వాసవి క్లబ్స్ ఇంటర్నేషనల్ ప్రెసిడెంట్ పాలకుర్తి గాయత్రి రంగ ప్రకాష్ చేతులు మీదుగా అవార్డ్ అందుకోవడం జరిగింది. ఈ సందర్భంగా గవర్నర్ విజయలక్ష్మి గారు మాట్లాడుతూ 2023 వ సంవత్సరంలో వాసవి జిల్లా గవర్నర్ గా నేను అందించిన సేవలకు గాను అంతర్జాతీయ అధ్యక్షురాలు గాయత్రి గారు గుర్తించి బెస్ట్ గవర్నర్ గా ఎంపిక చేయడం జరిగిందని అందుకు వారికి మా జిల్లా తరుపున ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈ అవార్డ్ నా మీద ఇంకా బాధ్యతను పెంచిందని తెలియజేశారు. ఈ సంవత్సరం నా గవర్నర్‌గా పదవి స్వీక ́రించిన సమయం నుండి నాకు అందదండలు అందించి నన్ను ముందుకు నడిపిన జిల్లా ఐ ఈ స ఆఫీసర్స్ కు సహాయ సహకారాలు అందించి నా విజయంలో తోడ్పాటు అందించిన ప్రతి ఒక్కరికీ హృదయ పూర్వక ధన్యవాదాలు తెలిపారు.

ఈ సంద ర్భంగా డిస్ట్రిక్ట్ వి 204 ఏ జిల్లా మొ త్తం వివిధ విభాగాలలో 25 అవార్డ్స్ ను అందుకోవడం జరిగింది. అని తెలిపారు. బెస్ట్ గవర్నర్ గా అవార్డ్ అందుకున్న విజయలక్ష్మి ని జిల్లా వాసవియన్ నాయకులు వినుకొండ వాసవి క్లబ్, వనిత క్లబ్, యూత్ క్లబ్ నాయకులు ప్రత్యేకంగా అభినంద ́నలు తెలిపారు. విజయవాడలో జరిగిన ఈ కార్యక్రమంలో ఇంటర్నేషనల్ సెక్రెట రీ ఇరుకుల్ల రామకృష్ణ ఇంటర్నేషనల్ ట్రెజరర్ ఇమ్మడిశెట్టి సంతోష్ చక్రవర్తి అలాగే అంతర్జాతీయ పూర్వ అధ్యక్షులు మరియు వాసవి నాయకులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు

## నూతన క్యాంటీన్ ప్రారంభం




వినుకొండ, మేజర్‌న్యూస్: న్యాయవాద సంఘ భవన ఆవరణలో నూతనంగా నిర్మించిన క్యాంటీన్ భవనమును న్యాయవాద సంఘ అధ్యక్షుడు చాగంటి వీరాంజనేయ చౌదరి అధ్యక్షతన ప్రారంభించటం జరిగినది. ముందుగా శాసనస భ్యులు బొల్లా బ్రహ్మనాయుడు, స్థానిక ఏజిపి సీనియర్ న్యాయవాది ఎంఎన్ ప్రసాదు మరియు స్థానిక మున్సిపల్ స్టాండింగ్ కౌన్సిల్ కర్నాటి చెన్నకేశవరెడ్డి అసోసియేషన్ కార్యవర్గ సభ్యులు పేర్లతో కూడిన శిలాఫల కమను ఆవిష్కరించి తదుపరి నూతన క్యాంటీన్ ని ప్రారంభించడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ న్యాయస్థానమునకు వచ్చేటటువంటి కక్షిదారులు మరియు న్యాయవాద సభ్యులకు సౌకర్యార్థము ఈ క్యాంటీన్ ఏర్పాటు చేయడం జరిగింది అని అన్నారు న్యాయవాద మిత్రులు డ్రెస్ లో ఉండి రోడ్డు దాటి అటు వైపుకు వెళ్లి కాఫీ టీ వంటి అల్పాహారం సేవించుటకు ఎంతో ఇబ్బంది కరంగా ఉన్నదని అంతేగాక కక్షిదారులు కోర్టులో కేసులు నడిచే సందర్భంలో వారు బయటకు వెళ్లి టీ కాఫీ మరియు అల్పాహారములు సేవించుట ఆ సమయంలో జరిగే కోర్టు విచారణలో ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, ఇప్పుడు అటువంటి ఇబ్బందులు లేకుండా ఎంతో సౌకర్యం గా తక్కువ ధరలకే అల్పాహారం మరియు టీ కాఫీలు లభిస్తున్నాయని ,దీని ఏర్పాటులో స్థానిక గౌరవ శాసనసభ్యులు శ్రీ బొల్లా బ్రహ్మనాయుడు గారి కృషి సహాయము ఎంతో ఉందని వారికి ధన్యవాదాలు తెలియజేశారు. ఇంకా అనతి కాలంలోనే అదనపు జూనియర న్యాయస్థానం ఏర్పాటు పనులు కూడా జరుగుతున్నాయని త్వరలో ఏర్పాటు చేయగలమని ఆశా భావం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో సీనియర్ న్యాయవాదులైనటువంటి పీజే లూకా, ఎం. ఎన్. ప్రసాదు, కర్నాటి చెన్నకేశవరెడ్డి, ముట్లూరు ఎలేషా బాబు, భాను తేజ గరికపాటి సురేష్,తలారి ఆంజనేయులు, మహమ్మద్ ఖాసిం, ఎండ్లూరి సత్య నారాయణ, గంధం హరిప్రసాద్, అశోక్ బాబు, గౌస్ మొహిద్దిన్, మల్లికార్జున్ రెడ్డి, బెక్కంటి నాగరాజు, ఎలవర్తి శ్రీనివాస రావు, దుగ్గపోగు విజయ్, డీజే కుమార్ ఇంకా పలువురు న్యాయవాదులు న్యాయవాద గుమస్తాలు పాల్గొన్నారు ఈ సందర్భంగా సీనియర్ న్యాయవాదులు ఎం. ఎన్. ప్రసాదు, కర్నాటి చెన్నకేశవరెడ్డి మాట్లాడుతూ క్యాంటీన్ ఏర్పాటు విషయంలో స్థానిక శాసన సభ్యులు బొల్లా బ్రహ్మనాయుడు కృషి ఎంతో విశేషమని వారి యొక్క సహాయ సహకారంలకు ధన్యవాదములు తెలిపిరి. చివరిగా న్యాయవాద సంఘ కార్యదర్శి కే. హనుమం తరావు వందన సమర్పణ చేసి కార్యక్రమం విజయవంతం చేసిన అందరికి కృతజ్ఞతలు తెలియజేసారు.





- జపాన్ రాజధాని టోక్యోలో నిర్వహించిన ఇంటర్నేషనల్ ఫిజిక్స్ ఒలింపియాడ్-2023లో భారత విద్యార్థులు మూడు స్వర్ణం, రెండు రజత పతకాలు సాధించారు.
- ఉత్తర ఆఫ్రికా దేశమైన అల్జీరియా బ్రిక్స్ కూటమిలో తమకు సభ్యత్వం కల్పించాలని కోరుతున్నది.
- సహచర ఎంపీతో వివాహేతర సంబంధం బయట పడటంతో భారత సంతతికి చెందిన సింగపూర్ ఎంపీ లియోన్ పెరేరా తన పదవికి రాజీనామా చేశారు.
- క్యూఎస్ బెస్ట్ స్టూడెంట్ సిటీస్ సర్వే ప్రకారం ఉన్నత విద్యాభ్యాసం కోసం విద్యార్థులకు ప్రపంచంలో అత్యంత ఉత్తమమైన నగరంగా బ్రిటన్ రాజధాని లండన్ నిలిచింది. జపాన్ రాజధాని టోక్యో రెండో స్థానంలో నిలువగా, దక్షిణకొరియా రాజధాని సియోల్ మూడో స్థానం దక్కించుకున్నది.
- ప్రపంచంలో అత్యంత శక్తిమంతమైన పాస్‌పోర్ట్‌గా సింగపూర్ పాస్‌పోర్ట్ నిలిచింది. ఈ దేశ ప్రజలు వీసా లేకుండానే 192 దేశాలకు వెళ్లవచ్చు. 57 దేశాలకు ప్రయాణించే వీలు కల్పిస్తున్న భారత వీసా 80వ స్థానంలో నిలిచింది.
- భవిష్యత్తులో ఆహార కొరత లేకుండా చూసేందుకు విదేశాలకు బాస్మతీయేతర తెల్ల బియ్యం ఎగుమతులను నిషేధిస్తూ భారతదేశం తీసుకున్న నిర్ణయం అమెరికాలో గందరగోళానికి దారితీసింది. ఈ నిర్ణయం వల్ల చాలా దేశాల్లో బియ్యం సంక్షోభం ఏర్పడింది. అమెరికాతోపాటు పలు దేశాల్లోని బియ్యం ధరలకు రెక్కలొచ్చాయి. భారత్ నుంచి నెలకు సగటున 6 వేల మెట్రిక్ టన్నుల బియ్యం యూఎస్ఏకు ఎగుమతి అవుతుంది. తెలుగు రాష్ట్రాల నుంచే 4 వేల మెట్రిక్ టన్నులు ఎగుమతి అవుతుంది
- ప్రముఖ మైక్రోబ్లాగింగ్ సంస్థ ట్విట్టర్ లోగో మారింది. ఇప్పటి వరకు ట్విట్టర్‌కు పక్షి లోగో ఉండగా ఆ పక్షిని తొలగించి 'ఎక్స్' లోగోను పెట్టారు.
- జపాన్‌లోని చిబాలో జరిగిన 64వ అంతర్జాతీయ మ్యాథ్స్ ఒలింపియాడ్‌లో బెంగళూరు విద్యార్థి అతుల్(17) గోల్డ్ మెడల్ కైవసం చేసుకున్నాడు.
- పశ్చిమ మధ్య పసిఫిక్ సముద్రంలోని ద్వీప దేశమైన తువాలు సముద్ర మట్టం బాగా పెరుగుతుండటంతో కొద్ది కాలానికి నీట మునిగి అదృశ్యం అవుతుందని శాస్త్రవేత్తలు అంచనా వేస్తున్నారు.
- నేల, నీరు, బురద, రాళ్లలోనూ దూసుకెళ్లే సరికొత్త ఆల్ టెరైన్ వెహికిల్ (ఏటీవీ)ని ఫిన్లాండ్ కంపెనీ అభివృద్ధి చేసింది. 18 చక్రాలు ఉండే ఈ ఏటీవీకి 'ఫ్లయింగ్ ఐబ్రో' అని పేరు పెట్టారు
- బెంగళూరుకు చెందిన ఇండియన్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ సైన్స్, జపాన్‌లోని నీల్‌గాత యూనివర్సిటీకి చెందిన పరిశోధకులు హిమాలయాల్లో పురాతన సముద్ర అవశేషాలను కనుగొన్నారు.
- గ్లోబల్ ఇండెక్స్ 2050 నాటికి ప్రపంచలో అతిపెద్ద ఆర్థిక వ్యవస్థ గల దేశాలలో చైనా, అమెరికా తొలి రెండు స్థానాల్లో ఉన్నాయి. మూడో స్థానాన్ని భారత్ దక్కించుకుంది. 2027-28 నాటికే భారత్ అతిపెద్ద మూడవ ఆర్థిక వ్యవస్థగా అవతరించనుందని ఎస్‌బీఐ ఎకోరాప్ సర్వే తెలిపింది.
- తోషాఖానా (కానుకల ఖజానా) అవినీతి కేసులో పాకిస్థాన్ మాజీ ప్రధాని, పీటీఐ పార్టీ చీఫ్ ఇమ్రాన్ ఖాన్‌కు మూడేళ్ల జైలు శిక్ష పడింది.
- 12.3 బిలియన్ల మైళ్ల దూరంలో ఉన్న వోయేజర్2 స్పేస్‌క్రాఫ్ట్‌కు మళ్లీ సిగ్నల్స్ అందాయి. జూలైలో ఆ స్పేస్‌క్రాఫ్ట్‌తో నాసాకు లింక్ తెగిపోయింది
- మయన్మార్ పౌరనేత ఆంగ్ సాన్ సూకీకి విముక్తి లభించింది. ఆమెకు సైనిక ప్రభుత్వం క్షమాభిక్ష కల్పించింది. కానీ ఆమెను హౌజ్ అరెస్టులో ఉంచనున్నట్లు తెలుస్తోంది. 2021లో సూకీని సైన్యం అదుపులోకి తీసుకుంది.
- పాకిస్థాన్ మాజీ ప్రధాని ఇమ్రాన్‌ఖాన్‌పై పాక్ ఎన్నికల సంఘం ఐదేళ్ల పాటు ఏ ఎన్నికల్లో పోటీ చేయకుండా నిషేధం విధించింది. తోషాఖానా అవినీతి కేసులో కోర్టు ఇమ్రాన్‌ఖానును దోషిగా తేల్చి, మూడేళ్ల శిక్ష విధించిన నేపథ్యంలో ఎన్నికల సంఘం ఈ నిర్ణయం తీసుకొన్నది.
- ఉక్రెయిన్‌పై రష్యా దాడిని ఖండించిన ప్రముఖ సైన్స్ ఫిక్షన్ రచయిత దిమిత్రి అలెక్సీవిచ్ గ్లుఖోవ్‌స్కీకి రష్యా కోర్టు జైలు శిక్ష విధించింది.
- చంద్రుడిపైకి రష్యా మళ్లీ రాకెట్ ప్రయోగం చేపట్టింది. దక్షిణ ధ్రువమే లక్ష్యంగా 'లునా -25' అనే స్పేస్‌క్రాఫ్ట్‌ను ప్రయోగించింది.
- సుమారు 50 ఏళ్ల తర్వాత రష్యా చేపట్టిన మూన్ మిషన్ ఫెయిల్ అయ్యింది.
- ప్రపంచంలోనే అత్యధికంగా బంగారం నిల్వలు ఉన్న దేశంగా గుర్తింపు యునైటెడ్ స్టేట్స్ ఆఫ్ అమెరికాకు దక్కింది. భారత దేశం 794.62 టన్నుల బంగారం నిల్వలతో 9వ స్తానంలో ఉంది.
- దక్షిణాఫ్రికాలోని జోహన్నెస్‌బర్గ్‌లో ఈనెల 22 నుంచి 24 వరకు జరగనున్న బ్రిక్స్ సదస్సులో ప్రధాని నరేంద్రమోడీ, చైనా అధ్యక్షుడు షీజిన్‌పింగ్ మరోసారి భేటీకాబోతున్నారు.
- పాకిస్థాన్ ప్రధాని షెహబాజ్ షరీఫ్ ఇటీవల ఆ దేశ జాతీయ అసెంబ్లీని రద్దు చేసిన నేపథ్యంలో ఆపద్ధర్మ ప్రధానిగా బలూచిస్థాన్‌కు చెందిన ఇండిపెండెంట్ సెనేటర్ అన్వర్ ఉల్ హాక్ కాకర్‌ను నియమించారు.
- సెప్టెంబర్ 9 నుంచి 10 వరకు ఢిల్లీలో జీ-20 సమ్మిట్ నిర్వహిస్తున్నారు. అమెరికా అధ్యక్షుడు జో




బైడెన్ సహా పలు దేశాధినేతలు ఈ సదస్సుకు హాజరవుతున్నారు.
- మహామేధావి, గొప్ప గణిత శాస్త్రవేత్త సీఆర్ రావు కన్నుమూశారు. స్టాటిస్టిక్స్‌లో ఎన్నో సిద్ధాంతాలను అభివృద్ధి చేసిన ఆయన 102 ఏళ్ల వయసులో తుది శ్వాస విడిచారు.
- పురుషుల్లో ఉండే 'వై'క్రోమోజోమ్‌కు చెందిన సంపూర్ణ జన్యుక్రమాన్ని శాస్త్రవేత్తలు గుర్తించారు. పురుషుల్లో వంధ్యత్వంతో పాటు ఇతర ఆరోగ్య కారణాలకు చెందిన లోపాలను ఆ సీక్వెన్సింగ్ ద్వారా తెలుసుకోనున్నారు.
- ఉక్రెయిన్‌పై యుద్ధంలో రష్యాకు మద్దతుగా పోరాడిన కిరాయి సైన్యం 'వాగ్నర్ గ్రూప్ అధిపతి ప్రిగోజిన్ విమాన ప్రమాదంలో మరణించాడు.
- బ్రిక్స్ గ్రూప్‌లో మరో ఆరు దేశాలు చేరనున్నాయి. అర్జెంటీనా, ఈజిప్ట్, యూఏఈ, ఇరాన్, సౌదీ అరేబియా, ఇథియోపియాలకు సభ్యత్వం ఇవ్వాలని దక్షిణాఫ్రికాలో జరిగిన సదస్సులో సభ్య దేశాలు నిర్ణయించాయి. 2024జనవరి నుంచి నూతన దేశాలకు సభ్యత్వం లభిస్తుంది.
- వివాదాస్పద చైనా 'స్టాండర్డ్ మ్యాప్-2023'ను భారత్‌తో పాటు పిలిప్పీన్స్, బ్రూనై, మలేషియా, తైవాన్ తదితర దేశాలు ఖండించాయి. భారత్‌లోని అరుణాచల్‌ప్రదేశ్, లడాఖ్ ప్రాంతాలను తమ దేశంలోనే ఉన్నట్లు చైనా తన మ్యాప్‌లో చూపించింది. దీంతో పాటు మరికొన్ని దేశాల భాగాలను తమ భూభా గంగా చిత్రీకరించింది. దక్షిణ చైనా సముద్ర భూభా గాన్ని కూడా చైనా తమ మ్యాప్‌లో పొందుపరచగా దీన్ని వియత్నాం ఖండించింది. దక్షిణ చైనా సముద్ర ప్రాంతంలో చైనా విస్తరణను గుర్తించడం లేదని పిలి ప్పీన్స్ తెలిపింది. మలేషియా కూడా దీనిని తీవ్రంగా వ్యతిరేకించింది. దక్షిణ చైనా సముద్ర ప్రాంతంలో 80 శాతం తమదే అని చైనా తన కొత్త మ్యాప్‌లో పేర్కొనగా, ఆ ప్రాంతంలో తమ జలాలు కూడా ఉన్నట్లు పిలిప్పీన్స్, బ్రూనై,మలేషియా, తైవాన్ దేశాలు పేర్కొంటున్నాయి.



- స్పెయిన్‌లో ఏటా ఆగస్టు నెల చివరి బుధవారం నాడు 'లా టొమాటినా' పేరుతో జరుపుకునే టమాటా ఫెస్టివల్ ను ఘనంగా నిర్వహించారు.
- సింగపూర్ దేశ తొమ్మిదో అధ్యక్షుడిగా భారత సంతతి వ్యక్తి, ఆర్థికవేత్త థర్మన్ షణ్ముగరత్నం ఎన్నికయ్యారు.
- శాస్త్రవేత్తలు మొట్టమొదటిసారిగా ఆక్సిజన్-28 ఐసోటోప్‌ను గుర్తించారు. ఈ ఆక్సిజన్-28 ఐసోటోప్ 20 న్యూట్రాన్‌లను, ఎనిమిది ప్రోటాన్‌లను కలిగి ఉంటుంది. ఇప్పటి వరకు అందుబాటులో ఉన్న ఆక్సిజన్ రకాల్లో ఇది పరిమాణంలో పెద్దదిగా చెప్పవచ్చు.
- గాబన్ దేశంలో అధ్యక్షుడిని పదవీచ్యుడిని చేసి సైన్యం అధికారాన్ని హస్తగతం చేసుకున్నది.
- అమెరికాలోని కాలిఫోర్నియా రాష్ట్రంలో కుల వివక్ష వ్యతిరేక బిల్లును తెచ్చారు.
- ఎమ్మర్సన్ మంగాగ్వా వరుసగా రెండోసారి జింబాబ్వే అధ్యక్షుడిగా ఎన్నికయ్యారు.
- ప్రపంచంలో అత్యంత కాలుష్య నగరంగా భారత దేశ రాజధాని ఢిల్లీ నిలిచింది. ప్రపంచ ఆరోగ్య సంస్థ నిర్దేశించిన వార్షిక సగటు కాలుష్య పరిమితి (5 మైక్రోగ్రామ్స్ పర్ క్యూబిక్ మీటర్) కంటే ఢిల్లీలో కాలుష్యం చాలా అధికంగా ఉన్నట్లు యూనివర్సిటీ ఆఫ్ షికాగో ఎనర్జీ పాలసీ ఇన్‌స్టిట్యూట్ విడుదల చేసిన ఎయిర్ క్వాలిటీ లైఫ్ ఇండెక్స్ (ఏక్యూఎల్ఐ) స్పష్టం చేసింది.
- 2023-24 ఆర్థికసంవత్సరంలో ఏప్రిల్-జూన్ త్రైమాసికంలో భారత ఆర్థిక వృద్ధి రేటు 7.8%గా నమోదైంది. గత త్రైమాసికంలో 6.1% వృద్ధి రేటు నమోదైంది. ప్రపంచంలోనే అతిపెద్ద ఆర్థిక వ్యవస్థలన్నీ భారత్ వైపు చూస్తుండటమే దీనికి కారణం. గత కొంత కాలం నుంచి చైనా గడ్డు పరిస్తితులను ఎదుర్కొంటోంది. వృద్ధి, రికార్డు స్థాయిలో యువత నిరుద్యోగం, తక్కువ విదేశీ పెట్టుబడులు, బలహీన ఎగుమతులు లాంటి సమస్యలతో సతమతమవుతోంది. ఈ క్రమంలో భారత వృద్ధి రేటు పెరిగింది.
- భారత్ అధ్యక్షతన జరుగుతున్న జీ20 దేశాధినేతల శిఖరాగ్ర సమావేశంలో ఆఫ్రికన్ యూనియన్‌కు జీ20లో శాశ్వత సభ్యత్వం కల్పించారు. ఈ సందర్భంగా ఆఫ్రికన్ యూనియన్ అధినేత అజాలీ అసౌమనీని శాశ్వత సభ్యులకు కేటాయించిన కుర్చీలో కూర్చోబెట్టారు.
- చంద్రుడిపైకి ల్యాండర్ మిషన్ విజయవంతంగా ప్రయోగించినందుకు జపాన్ ఏరోస్పేస్ ఎక్స్‌ప్లోరేషన్ ఏజెన్సీని ఇస్రో గురువారం అభినందించింది.
- చంద్రుడిపై దక్షిణ ధ్రువానికి 600 కిలోమీటర్ల దూరంలో విక్రమ్ ల్యాండైంది. ఆ ల్యాండింగ్ సైట్‌కు చెందిన ఫోటోలను నాసా రిలీజ్ చేసింది.
- దేశ రాజధాని ఢిల్లీలో ఈ నెల 9, 10 తేదీల్లో జీ-20 సదస్సును నిర్వహించారు. ఈసమావేశాలకు ప్రపంచ దేశాలకు చెందిన అధినేతలు భారత్‌కు తరలి వచ్చారు. అమెరికా అధ్యక్షుడు జో బిడెన్, బ్రిటన్ ప్రధాని రిషి సునక్, కెనడా ప్రధాని జస్టిన్ ట్రూడో,



ఫ్రాన్స్ అధ్యక్షుడు ఇమ్మాన్యుయేల్ మాక్రాన్, జపాన్ ప్రధాని ఫిమియో కిషిడా, ఆస్ట్రేలియా ప్రధాని ఆంథోనీ అల్బనీస్, దక్షిణ కొరియా అధ్యక్షుడు సహా 20 దేశాల అధ్యక్షులు, ప్రధానులు సమావేశంలో పాల్గొనేందుకు ఢిల్లీకి చేరుకున్నారు.
- ఇజ్రాయెల్ శాస్త్రవేత్తలు స్త్రీ, పురుషుల కలయికతో సంబంధం లేకుండానే పిండాన్ని సృష్టించారు. రెహోవాత్‌లోని వీజ్‌మన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ సైన్స్‌కు చెందిన పరిశోధకుల బృందం ఈ విప్లవాత్మక ఆవిష్కరణ చేసింది. మనిషి మూలకణాన్ని ఉపయోగించి అచ్చంమానవ పిండాన్ని పోలిన ఆకారాన్ని వారు సృష్టించారు.
- రొటేషన్ పద్ధతిలో జీ20కి అధ్యక్షత వహించే క్రమంలో 2024 సమావేశాలకు బ్రెజిల్, 2025లో దక్షిణాఫ్రికా ఆతిథ్యం ఇవ్వనున్నాయి. ఈ క్రమంలో 2026 సమావేశాలకు అమెరికా నేతృత్వం వహించాల్సి ఉంది.
- భారత్, మిడిల్ ఈస్ట్, యూరోప్ మధ్య వాణిజ్య సంబంధాలను పెంపొందిం చేందుకు కనెక్టివిటీ కారిడార్‌ను ప్రపంచ నేతలు ప్రారంభించారు. ఢిల్లీలో జరిగిన జీ20 శిఖరాగ్ర సమావేశంలో ఈ మేరకు చారిత్రక నిర్ణయం తీసుకున్నారు.
- జీ20 ఈ ఏడాది సదస్సు థీమ్‌గా ఒక భూమి, ఒక కుటుంబం, ఒకే భవిష్యత్‌ను ప్రతిబింబించే వసుధైక కుటుంబ భావనను ఎంచుకున్నారు. సదస్సు చివరి రోజు అధ్యక్ష అధికార దండాన్ని ప్రధాని నరేంద్ర మోదీ బ్రెజిల్ అధ్యక్షుడికి అంద చేశారు.
- ప్రఖ్యాత టైమ్ మ్యాగ్‌జైన్ రూపొందించిన టాప్ 100 ఎమర్జింగ్ లీడర్స్ జాబితాలో భారత మహిళల క్రికెట్ జట్టు కెప్టెన్ హర్మన్‌ప్రీత్ కౌర్‌తోపాటు మరో ఇద్దరు భారతీయులు చోటు దక్కించుకున్నారు.
- ప్రపంచంలోనే అత్యంత పొడవైన కుక్క గా గిన్నిస్ వరల్డ్ రికార్డ్స్‌లో చోటు దక్కించుకున్న గ్రేట్ డేన్ కుక్క జ్యూస్ మరణించింది.గ్రేట్ డేన్ 1.046 మీటర్ల (3 అడుగుల 5.18 అంగుళాలు) పొడవు ఉండేది.
- 'పవర్ పాయింట్ ప్రజెంటేషన్' సాఫ్ట్‌వేర్ రూపకర్తల్లో ఒకరైన డెన్నిస్‌ఆస్టిన్(76) అమెరికాలో కన్నుమూశారు.
- కెనడాలోని ఖలిస్థాన్ అనుకూల అంశాలకు వ్యతిరేకంగా చర్యలు తీసుకోవాలన్న భారత్ పిలుపు పట్ల ఆ దేశ ప్రభుత్వం ఉదాసీనత కారణంగా ఇరు దేశాల మధ్య సంబంధాలు క్షీణించాయి.
- పశ్చిమ బెంగాల్లోని శాంతినికేతన్, కర్ణాటకలోని బేలూర్, హళేబీడ్, సోమనాథ్పురాలోని 'హొయసల' దేవాలయాలను ప్రపంచవారసత్వ కట్టడాల జాబితాలోకి చేర్చినట్లు యునెస్కో వెల్లడించింది. సౌదీ అరేబియాలో జరుగుతోన్న 45వ వరల్డ్ హెరి టేజ్ కమిటీలో ఈ నిర్ణయం తీసుకున్నారు. దీంతో భారత్ నుంచి ఈ జాబితాలో వారసత్వ గుర్తింపు పొందిన ప్రదేశాల సంఖ్య 42కి చేరింది.
- ఆధునికయుగంలో భారత్ వెలుపలనిర్మితమైన ప్రపంచంలోనే అతిపెద్ద హిందూ దేవాలయం అక్టోబరు 8న అమెరికాలోని న్యూజెర్సీలో ప్రారంభం కానుంది.
- అంతరిక్షంలో రెండు దశాబ్దాలకు పైగా వ్యోమగాములకు సేవలందిస్తున్న ఇంటర్నేషనల్ స్పేస్ స్టేషన్ (ఐఎస్ఎస్)ను కూల్చేందుకు అమెరికా అంతరిక్ష పరిశోధన సంస్థ (నాసా) నిర్ణయించింది. 2031 నాటికి దీన్ని కూల్చివేయాలని నిర్ణయించారు ఐఎస్ఎస్‌ను న్యూజిలాండ్, సౌత్ అమెరికా మధ్యలో ఉన్న పసిఫిక్ మహా సముద్ర జలాల్లోని శాటిలైట్ శ్మశానవాటికగా పిలిచే పాయింట్ నిమో వద్ద కూల్చివేస్తారు.
- భారత్‌లో దౌత్యపరమైన కార్యకలాపాలను నిలిపివేస్తున్నామని అఫ్ఘానిస్థాన్ రాయబార కార్యాలయం ప్రకటించింది.
- ఇస్రో ప్రయోగించిన ఆదిత్య-ఎల్1 శాటిలైట్ భూ కక్ష్యలను పూర్తి చేసుకొని, భూ ట్రాన్స్‌ఫర్ కక్ష్యలోకి ప్రవేశించి, భూ ఉపరితలం నుంచి 9.2 లక్షల కిలోమీటర్ల దూరంలోని భూ ప్రభావ గోళాన్ని దాటి సూర్యుడి వైపు ప్రయాణిస్తోంది.
- ప్రముఖ భారతీయ ఆధ్యాత్మిక గురువులు శ్రీశ్రీ రవిశంకర్, ఆచార్య లోకేశ్ ముని ప్రపంచశాంతి, కోసం గొప్ప కృషి చేస్తున్నట్లు అమెరికన్ కాంగ్రెస్ ప్రశంసించింది. వాషింగ్టన్ డీసీలోని నేషనల్ మాల్‌లో 'ఆర్ట్ ఆఫ్ లివింగ్' ఆధ్వర్యంలో జరుగుతున్న నాలుగో ప్రపంచ సాంస్కృతిక ఉత్సవాల ప్రారంభ కార్యక్రమంలో ప్రత్యక్షంగా దాదాపు 10 లక్షల మంది వీక్షించినట్లు ఆర్ట్ ఆఫ్ లివింగ్ ప్రకటించింది.

## నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేసిన శాసనమండలి ప్రభుత్వ విప్ జంగా



దాచేపల్లి మేజర్‌న్యూస్: గురజాల నియోజకవర్గ ప్రజలకు నూతన సంవత్సరం సందర్భంగా ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర ప్రజలకు, తెలుగువారందరికీ నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు. శాసనమండలి ప్రభుత్వవిప్ జంగా కృష్ణమూర్తి 2024లో ఇంటింటా ఆనందాలు, ప్రతి కుటుంబంలో అభివృద్ధి కాంతులు వెల్లివిరియాలని ఈ సందర్భంగా ఆయన ఆకాంక్షించారు. అన్ని ప్రాంతాలు, అన్ని సామాజిక వర్గాలు సుస్థిరమైన అభివృద్ధి పథంలో ప్రయాణించేలా కృషి చేస్తున్న ప్రభుత్వానికి, రాష్ట్రంలో ఉన్న ప్రతి ఒక్క కుటుంబంలో ప్రతి ఒక్కరికీ 2024లో దైవానుగ్రహం సంపూర్ణంగా లభించాలని రైతులకు పంటలు బాగా పండి సుఖశాంతులతో ఉండాలని ఆయన కోరుకున్నారు.

## వణికిస్తున్న చలిమంచు..

### అప్రమత్తంగా ఉండాలని వాతావరణశాఖ హెచ్చరిక



పిడుగురాళ్ల టౌన్, మేజర్‌న్యూస్: పల్నాడులో చలిమంచు వణికిస్తున్నది. రోజురోజుకు ఉష్ణోగ్రతలు అత్యంత కనిష్టానికి పడిపోతుండడంతో చలితీవ్రత తీవ్రంగా పెరుగుతోంది. తెల్లవారుజామున నుండి సూర్యోదయం 9 గంటలు అయినా కూడా చాలా సేపటి వరకు మంచుదుప్పటి వదలడంలేదు. మరో రెండు రోజులు అప్రమత్తంగా ఉండాలని వాతావరణ శాఖ హెచ్చరించింది. గుంటూరు, బాపట్ల, పల్నాడు జిల్లాలలో కశ్మీర్ లాగా ఉష్ణోగ్రతలు కనిష్టానికి పడిపోతున్నాయి. దీంతో పల్నాడు ప్రాంతాలు చలి తీవ్రతకు గజగజ వణికిపోతున్నాయి. ఉదయం 8 దాటినా జనాలు రోడ్డుపైకి రావలంటే భయ పడుతున్నారు. కానీ ఒక చిన్నారి పొగమంచు కురుస్తున్నా.. ట్రై సైకిల్ ఎక్కి ఆడటం చూస్తుంటే ముచ్చటేస్తుంది. పెద్దల సైతం మంచు కురుస్తుం డటంతో వాహన దారులు ఇబ్బందులకు గురవుతున్నారు. ఈ చిన్నారి మాత్రం మంచులో సరదాగా ఆడుకుంటుంది. పట్టణంలో పొగ మంచు కారణంగా, సున్నం క్వారీల డస్ట్ వల్ల ఘోర రోడ్డు ప్రమాదాలు జరుగుతున్నాయి. అద్దంకి టు మార్కెట్ పల్లి జాతీయ రహదారిపై పలు వాహనాలు ఢీ కొని ప్రమాదాలు జరుగుతున్నాయి. ప్రజలు తగు జాగ్రత్తలు తీసుకొని అప్రమత్తంగా వ్యవహరించాలి.

# విజయ బావుటా ఎగురవేద్దాం: కొమ్మాలపాటి



పెదకూరపాడు మేజర్ న్యూస్: సమన్వయంతో వచ్చే ఎన్నికల్లో ఉమ్మడి ప్రణాళికను అమలు చేసి వైకాపాను ఇంటికి పంపిద్దామని మాజీ ఎమ్మెల్యే డాక్టర్ కొమ్మాలపాటి శ్రీధర్ అన్నారు. ఆదివారం గుంటూరు క్యాంపు కార్యాలయంలో జనసేన ముఖ్య నాయకులతో సమావేశం నిర్వహించారు. వైకాపా రాక్షస పాలన నుంచి విముక్తి కలిగించ డానికి రెండు పార్టీలు కలిసి ముందుకు వెళ్తున్నాయి అన్నారు. వైకాపా విముక్తి తోనే రాష్ట్రానికి ప్రజలకు భవిష్యత్తు ఉంటుందన్నారు. వైకాపా కొనసాగిస్తున్న దుర్మార్గ పాలనను ప్రజలకు వివరిద్దామన్నారు. ప్రజా సంక్షేమం భావితరాల భవిష్యత్తు కోసం చంద్రబాబు పవన్ కళ్యాణ్ కలసి పనిచేస్తున్నారని తెలిపారు. వైకాపా ప్రజా వ్యతిరేక విధానాలను ప్రజలకు తీసుకెళ్లామని ఎప్పుడు ఎన్నికలు వచ్చినా వైకాపాకు తగిన గుణపాఠం చెప్పేందుకు ప్రజలు సిద్ధంగా ఉన్నారన్నారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ జనసేన నాయకులు పాల్గొన్నారు.

# 'ఎమ్మెల్యే బ్రహ్మనాయుడు మర్యాదగా మాట్లాడాలి '



వినుకొండ మేజర్‌న్యూస్: అంగన్వాడీల సమ్మె పట్ల సానుభూతి ప్రకటించిన వారిపై నియంతృత్వ పోకడలతో దుర్భాషలాడడం సమ్మె చేస్తున్న నిర్వాహకులను వారికి అండగా ఉన్న వామపక్ష నేతలను దురుసుగా ప్రవర్తించి దుర్భాషలాడిన ఎమ్మెల్యే బ్రహ్మనాయుడు జాగ్రత్త గా మాట్లాడితే బాగుంటుందని సిపిఐ వినుకొండ నియోజకవర్గ కార్యదర్శి బూదాల శ్రీనివాసరావు రైతు సంఘం పల్నాడు జిల్లా కార్యదర్శి ఉలవలపూడి రాములు హెచ్చరించారు. ఆదివారం నాడు పట్టణంలోని శివయ్య స్తూపం సెంటర్‌లో ఎమ్మెల్యే బ్రహ్మనాయుడు దిష్టి బొమ్మను దగ్ధం చేసిన అనంతరం వారు మాట్లాడుతూ సిపిఐ రాష్ట్ర సహాయ కార్యదర్శి ముప్పాళ్ళ నాగేశ్వరరావు వినుకొండ లోని సమ్మె దీక్షా శిబిరంలో ఉన్న అంగన్వాడీలకు మద్దతు తెలియజేసి అంతకు ముందు రోజే శాసనసభ్యుని ఇంటి వద్ద జరిగిన ఘర్షణల నేపథ్యం తెలుసుకొని ఎమ్మెల్యే ఆ విధంగా ప్రవర్తించి ఉండకూడదని ఇది చాలా దురదృష్టం అని వారి సమస్యలు పరిష్కరించడానికి కృషి చేయవలసిన శాసనసభ్యులు వారిపై వారికి అండగా ఉన్న ఏఐటియుసి, సిఐటియు నాయకులు హనుమంత్ రెడ్డి మారుతి వరప్రసాద్ ల పై దురుసుగా ప్రవర్తించి దుర్భాషలాడడాన్ని ఖండించిన నేపథ్యంలో ఈ జరిగిన సంఘటనపై సిఐటియు జిల్లా కమిటీ వారు ఇచ్చిన పిలుపుమేరకు పిడుగురాళ్ల సత్తెనపల్లి మాచర్ల తదితర ప్రాంతాల్లో అంగన్వాడీలు సమ్మె చేస్తున్న సెంటర్లలో సిఐటియు నాయకత్వంలో ప్రజా సంఘాలు అంగన్వాడీలు బ్రహ్మనాయుడు దిష్టిబొమ్మను తగల పెట్టడం జరిగిందని ఇది అంతయు ముప్పాళ్ళ నాగేశ్వరరావు చేశాడని మరుసటి రోజు జరిగిన ప్రెస్ మీట్ లో బ్రహ్మనాయుడు నోటికి వచ్చినట్లు మాట్లాడి ఛీ,ఛా అంటూ నీచమైన మాటలు మాట్లాడడానికి పూనుకున్నాడని ఆ మాటలు మేము కూడా మాట్లాడడం బాగా తెలుసని అంతకంటే ఎక్కువగా మాట్లాడగలమని మేము మాట్లాడితే ఒక నిజాయితీ గల కమ్యూనిస్టులుగా మాకు ఉండే నైతిక విలువలు దిగజారుతాయని అటువంటి దిగజారుడు మాటలు మాట్లాడిన బ్రహ్మనాయుడుకే అది తగిందని వారన్నారు. ఆ మరుసటి రోజే బ్రహ్మనాయుడు కళ్యాణమండపం వద్ద. కామ్రేడ్ ముప్పాళ్ళ నాగేశ్వరరావు గారి దిష్టిబొమ్మను తగలేశారని తెలిసిందని. ఎమ్మెల్యే గారు ప్రెస్ స్టేషన్ లో తన అనుచరుల చేత ఈ విధంగా చేయించడం నీతిమాలిన చర్యని అందుకే మేము ప్రతి చర్యగా ఎమ్మెల్యే దిష్టిబొమ్మను తగలవేయడం జరిగిందని ప్రతీకార చర్యలకు పూనుకుంటే తగిన మూల్యం చెల్లించుకోక తప్పదని వారన్నారు. కార్యక్రమంలో సిపిఐ మండల నాయకులు బి. సాగర్ బాబు, పిన్ని బోయిన వెంకటేశ్వర్లు,ఎ. పవన్ కుమార్, రామారావు, పేరుపోగు మార్కు, విద్యార్థి యువజన సంఘాల నాయకులు పులి శశి కుమార్, అఖిల్ బాబు, పి. వెంకటేశ్వర్లు, షేక్ మస్తాన్, కె. మల్లికార్జున రావు, నలబోతుల శ్రీను, నాగమల్లేశ్వరి, సో డాల సాంబయ్య, జల్లి వెంకటేశ్వర్లు, శ్రీను, కృపారావు, దానయ్య, తదితరులు పాల్గొన్నారు

## పుష్ప సినిమా స్టైల్ లో అక్రమ మద్యం రవాణా



పిడుగురాళ్ల రూరల్ మేజర్ న్యూస్ డిసెంబర్ 31 – పట్టణంలోని పోలీసులు మరియు సెబ్ ఆధ్వర్యంలో జాయింట్ తనిఖీలో పోలీసులు మరియు సెబ్ అధికారులకు రాబడిన సమాచారం పోలీస్ స్టేషన్ వద్ద తెలంగాణ వైపు నుండి వచ్చు వాహనాలు తనిఖీ చేయుచుండగా ఏపీ 07 సిఎక్స్ 3487 అను ఏర్టిగా వాహనమును ఆపి తనిఖీ చేయగా అందులో తెలంగాణ నుంచి కారులో బానెట్లో మరియు కారులో వివిధ ప్రదేశాల్లో దాచి పెట్టిన మద్యం బాటిళ్లను పోలీసులు స్వాధీనం చేసుకుని,సరఫరా చేస్తున్న శానం శేషుబాబు అనే అతనిని అదుపులో తీసుకొని అతని వద్ద నుంచి మాన్షన్‌హౌస్ 26ఫుల్ బాటిళ్లు, 18 హాఫ్ బాటిళ్లు,23 క్వార్టర్లు, రాయల్ స్టాగ్ మూడు ఫుల్ బాటిళ్లు, నాలుగు క్వార్టర్లు,మొత్తం సుమారు రూ.31,510 రూపాయలు విలువ చేసే తెలంగాణ మద్యం బాటిళ్ళు పట్టుకుని కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. ఈ తనిఖీలో సిఐ ఆంజనేయులు,సెబ్ సీఐ కొండారెడ్డి, సిబ్బంది,పట్టణ ఎస్ఐ కోటయ్య, రూరల్ ఎస్సై రబ్బాని ఖాన్ సిబ్బంది పాల్గొన్నారు

# గీతమ్స్‌లో నూతన సంవత్సర వేడుకలు



వినుకొండ మేజర్ న్యూస్ : పట్టణం వెన్నపూస వాగులోని గీతమ్స్ ఇంగ్లీష్ మీడియం హై స్కూల్ నందు ఆదివారం నూతన సంవత్సర వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా గీతమ్స్ విద్యా సంస్థల కరస్పాండెంట్ మాలపాటి కోటిరెడ్డి హాజరయ్యారు. ఈ సందర్భంగా వేడుకల్లో పాల్గొన్న మాలపాటి కోటిరెడ్డి మాట్లాడుతూ ముందుగా చిన్నారులకు ఉపాధ్యాయినీ, ఉపాధ్యాయులకు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం చిన్నారుల మధ్య కేక్ కట్ చేసి పంచిపెట్టారు. అనంతరం వారు మాట్లాడుతూ ఒక సంవత్సరం ముగింపు తరువాత మరుసటి సంవత్సర ప్రారంభ రోజు జరుపుకునే ఒక వేడుక. జనవరి 1న నూతన సంవత్సరం జరుపుకుంటాం న్యూ ఇయర్ డేగా ప్రపంచం అంతటా సంబరాలు జరుపుకుంటారు అని తెలియజేశారు. అనంతరం విద్యార్థులు వివిధ వేషధారణలతో చూపరులను అలరించారు. చివరిగా ఆటపాటలతో సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపల్ ఎం. కృష్ణవేణి మరియు ఉపాధ్యాయినీ ఉపాధ్యాయులు పాల్గొన్నారు.



## నూతన సంవత్సర వేడుకల్లో హద్దు దాటితే చర్యలు తప్పవు: ఎస్సై



రెంటచింతల, మేజర్‌న్యూస్:రెంటచింతల మండల లో నూతన సంవత్సరం వేడుకలు జరుపుకునే వారు పోలీసు నిబంధనలు విధిగా పాటించి శాంతి భద్రతలను పరిరక్షించాలని రెంటచింతల ఎస్సై శామ్యూల్ రాజీవ్ కుమార్ తెలిపారు. రోడ్లపై డాన్సులు, పార్టీలు చేసుకోరాదని, డీజేలు ఏర్పాటు చేసి అధిక శబ్దాలు చేయవద్దని పేర్కొన్నారు. నూతన సంవత్సర వేడుకలు ఇళ్ల వద్దనే కుటుంబంతో ప్రశాంతమైన వాతావరణంలో జరుపుకోవాలని సూచించారు. ఎవరైనా నిబంధనలు అతిక్రమిస్తే చట్టపరమైన చర్యలు తీసుకుంటామన్నారు. రెంటచింతల మండల ప్రజలను హెచ్చరించారు.

## ప్రజలందరికీ నూతన సంవత్సర శుభాకాంక్షలు.. చింతలపూడి శ్రీనివాసరావు



పిడుగురాళ్ళ, మేజర్‌న్యూస్: గురజాల నియోజకవర్గ ప్రజలందరికీ చింతలపూడి చారిటబుల్ ట్రస్ట్, పల్నాడు హాస్పిటల్స్ అధినేత చింతలపూడి శ్రీనివాసరావు నూతన సంవత్సర శుభాకాంక్షలను తెలిపారు. ఈ కొత్త సంవత్సరం నాడు ప్రజలందరు సుఖ శాంతులతో, ఆయురారోగ్యాలతో, అష్టైశ్వర్యాలను దేవుడు కలిగించాలని.. ఉద్యోగాలు, వ్యాపారాల్లో మరింత అభివృద్ధి జరగాలని, ముఖ్యంగా రైతులు పాడి పంటలతో వృద్ధి చెందాలని కోరుకుంటున్నట్లు వెల్లడించారు. ప్రతీ ఒక్కరి జీవితాల్లో ఈ నూతన సంవత్సరం కొత్త వెలుగులు రావాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నట్లు శ్రీనివాసరావు తెలిపారు.